Regd. No. B. MI. 18.

50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

ప్రతి 50 పైసలు శుక్రవారం 9-11-1979

అన్నిరకముల ఇనుపసామానులు, కమ్ములు, బండీపట్టాలు, అంగ్లేర్లు మరియు చీలలు, పైపులు, హాండ్ పంపులు, పారలు, పలుగులు వగైరాలకు విచ్చేయండి.

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(బంకుగొడ్డు - న్యూ హోటల్‌వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 44

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టాట్
కాపీయింగ్ సెంటర్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టాట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2138
అన్నిరకములైన డాక్యుమెంట్లు, మార్కులిస్టులు, లైసెన్సులు మొదలగువని కాపీలకిచ్చి ఇవ్వబడును.

రాష్ట్రంలో అరాచకం అల్లకల్లోలం సృష్టిస్తున్నారు!

రాష్ట్రంలో ఎక్కడచూచినా సమ్మెలు, బంద్‌లు, ఘెరావ్‌లు—

బస్సులను నడవనివ్వడంలేదు, రైళ్లకు అడ్డుపడుతున్నారు, పరిశ్రమలు మూత పడుతున్నాయి, పరిపాలనకు, ప్రతిష్టం భన కల్గిస్తున్నారు.

స్కూళ్లు కాలేజీలు అశాంతిమయంగా తయారయ్యాయి పోలీస్‌తో ఘర్షణలు, పోలీస్ బెదరింపులు, రాళ్ళవర్షాలు, లాఠీ చార్జీలు, తుపాకికాల్పులు పరిస్థితి అరాజకంగా అయోమయంగా, ఆవేదనా పూరితంగా రూపొందుతున్నది.

ఈవారంలో జరిగిన రెండు సంఘటనలు చూడండి: హైదరాబాదు ఆర్ టి సి బస్‌స్టేషన్‌వద్ద అర్ధరాత్రి సమయంలో వీధి జూదరులమీద పోలీస్ దాడిచేయగా ఒక యువకుడు దుర్మరణంపాలైనాడు పోలీస్ దెబ్బలవల్లనే అతను ప్రాణాలు కోల్పోయాడని ప్రతిపక్షాలన్నీ ఆరోపించాయి; నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బంద్ జరిపించాయి. ఇక్కడ ముఖ్యమైన అంశం ఇది కాదు: ఆయువకుని మరణం సందర్భంలో ప్రభుత్వం కొందరు పోలీస్ ఉద్యోగులను సస్పెండుచేస్తే, ఆ చర్యను ఉపసంహరించుకోవలసిందని, లేకుంటే ప్రత్యక్ష చర్యకు పూనుకోగలమని పోలీస్ ఉద్యోగులసంఘం బెదరించింది; దాంతో ప్రభుత్వం తనచర్యను ఉపసంహరించుకోక తప్పలేదు

రెండవ సంఘటన—సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ హయగ్రీవాచారిని ఐదు నందలమంది విద్యార్థులు ఆయన ఇంటివద్దనే ఘెరావ్‌చేశారు. ప్రయివేటు ఇంజనీరింగు కాలేజీలలో కేపిటేషన్ రుసుం

> మా రాజకీయ
> పరిశీలకుడు

తీసుకోకుండా చేయగలమని, మంత్రివర్గం అంగీకరించకుంటే మంత్రిత్వానికి రాజీనామా చేయగలనని ఆయనచేత వ్రాయించుకొని వదలిపెట్టారు.

ఈ పరిస్థితులు, ఈ సంఘటనలు ఏమ తెల్పి ముందున్న అరాజక వాతావరణాన్ని: ముఖ్యంగా బీహారు, గుజరాత్ సన్నివేశాలను జ్ఞప్తికి తేవడంలేదా? ఏమైనప్పి ముందున్న వాతావరణం రాష్ట్రంలో అలముకొంటున్నదనుకోవడానికి ఇవి ఆస్కారం కల్గించడంలేదా?

పరిస్థితులు ఆవేదనను, ఆందోళనను తీవ్రంగా కల్గిస్తున్నాయి ఇవి ఇట్లనే కొనసాగితే ప్రజలగతి ఏమిటి, దేశం గతి ఏమిటి అని హృదయాన్ని కలతపెడుతున్నాయి పోలీస్ చర్యలన్నిటిని ఎవ్వరూ సమర్థించరు, సమర్థించలేము కూడా. పరిస్థితినిబట్టివారు దురుసుగా వ్యవహరించవలసిరావచ్చు వ్యవహరించవచ్చు, అది దుష్పరిణామాలకు దారితీయవచ్చు వాళ్ళు అనుసరించే పద్ధతిలో అభిప్రాయభేదాలకు తావుండవచ్చుకాని; వారు శాంతి భద్రతల

—కొరవ 7వ పేజీలో

అయ్యో పాపం అమృతరావు!

తన అంతస్థు, తన పలుకుబడి, తన శక్తి తెలుసుకోకుండా మిడిసిపడిన హరిజన శాసనసభ్యుడు అమృతరావు బోర్లపడ్డారు. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మీద రౌడకత్తి, మీసందువ్వి (ఆయనకు మీసం లేదు లెండి), సవాల్ విసిరి, కడకు తానే విరగబడ్డాడు, పరాభవం పాలైనాడు. ఉన్న పదవి పోగొట్టుకోవడమేకాదు; చెంపలేసుకొని చెన్నారెడ్డికి దాసోహమన్నాడుకూడా.

రోశయ్య ఇందిరా కాంగ్రెస్‌లో చేరడంతో అమృతరావులో తెగులుబట్టింది. రోశయ్యకు మంత్రిత్వం వస్తే గుంటూరు జిల్లాలో ఇంకొకరికి అవకాశం లేదని, తనకు సున్నాయేనని భావించి చెన్నారెడ్డిమీద ద్వజమెత్తడం ప్రారంభించారు. హరిజన ఆర్థికసంస్థ వృత్తిబూటకమన్నారు దానికి నిధులే కేటాయించలేదన్నారు; చెన్నారెడ్డి హరిజన వ్యతిరేకన్నారు; ఇంకేమేమో అన్నారు; చెరువుమీద అలిగినట్లు, ఆర్థిక సహాయసంస్థ అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చారు. అంతటితోకూడా పూరుకోలేదు; రాష్ట్రంలో పోటీ ఇందిరా కాంగ్రెస్‌ను పెట్టనన్నారు, చెన్నారెడ్డిని గద్దె దింపుతానన్నారు, చెన్నారెడ్డి వ్యతిరేక

—కొరవ 7వ పేజీలో

పూర్తి విమాన ప్రయాణం

మీరు

వినోదపర్యటన చేయనున్నారా?

1980 ఏప్రిల్ నెలలో 14 రోజులు

కౌలాలంపూరు, బ్యాంగ్‌కాక్, హాంగ్‌కాంగ్, సింగపూరు, మనిలా, పెనాంగ్,

ఏర్‌కండిషన్ గదులు— మీ రుచులకు తగినట్లు భోజనం

—అనుభవపరులైన గైడ్లతో—

అన్నిఖర్చులు కలిపి టిక్కెట్టు 1-కి రూ. 6750

—ఇదే మొదటిసారి నెల్లూరు నుండి ప్రైవేట్‌గా బయలుదేరు గ్రూప్—

వెంటనే మీ టిక్కెట్టుకై మాతో సంప్రతించండి,

ఎ. రాజసింహ
గ్రూప్ లీడరు
శ్రీ రాజగోపాల్ ట్రావెల్ సర్వీస్
మూలపేట - నెల్లూరు-3.

ఏ విద్యార్హతాలేకుండా B. A. / B. Com. లకు అపియర్ కావచ్చు!

Postal / Regular Classes

Junior Inter (కాలేజీలకు వెళ్లు విద్యార్థులకు)

English & Maths Classes ప్రారంభమైనవి.

Senior Inter, (కాలేజికి వెళ్లు విద్యార్థులకు)

English క్రొత్త Batch

తే 15-11-79 దిన ప్రారంభించబడును.

రాజు ట్యుటోరియల్స్

M. S. RAJU. M.A., B.Sc.,
CORRESPONDENT

H. O.
NEAR V. R. COLLEGE
NELLORE.

B. O.
OPP FISH MARKET
BIG BAZAAR, NELLORE

PHONE : 1843

మేధావుల కచేరీ

'గోపి'

అనాసక్త యోగ సమాధినుండి మేధావులు ఇకనైనా మేల్కొంటారా?

మన మేధావులను 'అనాసక్తయోగులు'గా అంటే వట్టి వివేకాలేని వుంగవులుగా వర్ణించింది ఇటీవల 'ఈనాడు' సంపాదకీయం. వారు ప్రతి సంఘటనకూ స్పందిస్తారు, కాఫీ టేబిల్ వద్దించుకోరని; వ్యక్తి ఒక్కరితోనూ ఏకీభవిస్తారు, కాని ఒక్క విషయంలోనూ అందరితో ఏకీభవిస్తారని; విభేదించడం వారి సహజ లక్షణం, వారసత్వం అని; వారు రుషితుల్యులేనని; అందువల్లనే కామరాజుమీది వీటిదొబ్బుటంటి అనాసక్తియోగం వారికి సిద్ధించిందని 'ఈనాడు' అన్నది.

మేధావులు "ప్రతిసంఘటనకూ స్పందిస్తారు, విమర్శిస్తారు, తీర్పు చెబుతారు. ఆ తరువాత అనాసక్తయోగసమాధిలో పడిపోతారు....అందుకే మన మేధావులు మహాచిత్రవిచిత్రమైనవాళ్ళు. అన్నిటినీ చూస్తూనేవుంటారు. అన్నిటిలో మునుగుతూవుంటారు. అయినా అనాసక్తయోగ సమాధిలోవుంటారు అందుకే మేధావులు మహా చిత్రమైనవాళ్ళు" అన్నది 'ఈనాడు'.

ఇందులో ఎన్నితమాటా అక్షరసత్యమే. ఈస్వతంత్ర భారతదేశంలో మేధావులుగా చెలామణి అవుతున్నవాళ్ళనుమించిన విరువయోగ నిర్లిప్తజీవులు, 'అనాసక్తయోగులు' మరొకరు వుంటారన్నది నికార్పయిన నిజం. అంతేకాదు; సమాజంలో ఎటువంటి సంఘటనలేకుండా ఉష్ణోగ్రత పజ్జలమాదిరి బ్రతికేవారు, 'చిన్న నాపొట్టకు శ్రీరామరక్ష' అన్నట్లు గడిపే స్వార్థజీవులు; ఏగాలికాదవ ఎత్తే అవకాశవాదులూ-వీళ్ళంతా మనకు ఎక్కడోకాదు, మేధావివర్గాలనండేవారిలోనే దర్శనమిస్తారు. అనాదిదేశం ఈగతివట్టడానికి అధికారమదోన్మత్తులైన రాజకీయవాదులెంతగా బాధ్యులో, నిరాసక్తులైన మేధావులుండీ అంతే బదనాముమన్నది వడుగురాయకూడదు. ఈ దేశం నాకేమిచ్చిందిఁ-అనితప్ప, 'ఈదేశానికి నేనేమిచ్చాన'న్న ఆలోచన బుద్ధిజీవులకు రాకపోవడమే ఈ జాతికిపట్టిన దౌర్భాగ్యమని ఎవరో ఎక్కడో రాశారు. నిజానికి ఈ ముప్పయి ఏళ్ళలో దేశంలో జరిగిన గొప్ప దుష్పరిణామాలలో మొట్టమొదటిది మేధావివర్గంలో అనాసక్త ధోరణితోపాటు అవకాశవాదమైఖరికూడా ఏర్పడడం.

అవకాశవాదులైన మేధావులు అనాసక్తయోగులుగా ఉండలేరు; అనాసక్తయోగులైన మేధావులు అవకాశవాదులుకావడం చాలా అరుదు. వారు ఒకవిధంగా దేశానికి నష్టంకల్గిస్తే, వీరు మరొకవిధంగా కల్గిస్తున్నారు. మొత్తానికి ఇరువర్గాలవల్లా దేశం ఏకివ్వారు కీడేగాని మేలుజరగదంటేదన్నది అందరూ ఒప్పుకొనితీరాల్సిన వాస్తవం.

ఈ దేశంలో అవకాశవాదులైనమేధావులదే పైచేయిగా ఉంది. ఆది సహజమే. ఇన్నుదే కాదు, ఇక్కడే కాదు; ఎప్పుడైనా, ఎక్కడైన రాజకీయాన్ని ఆశ్రయించుకునే బుద్ధిజీవులదే అధిక్యతగా ఉంటుంది. అందులో ఆశ్చర్యమేమీలేదు. ఎందుకంటే రాజకీయాలు ఒక వ్యవస్థీకృత సంఘటితశక్తి. ఆ సంఘటితశక్తి ఏర్పడకముందే, ఏర్పడుతున్నప్పుడే, ఏర్పడ్డాక ఆ సంఘటితశక్తిలో చేరడానికి ఎవరికైనా ఆసక్తి ఉంటుంది. ఆ సంఘటితశక్తి ఏర్పడ్డాక ఆ శ

విద్యార్థులు గ్రహించాలి!

ప్రయివేటు ఇంజనీరింగు కాలేజీలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం విద్యార్థులకు ద్రోహం చేసేదని మా అభిప్రాయం. అది విద్యార్థులం కండ్లను విద్యార్థుల శ్రేయస్సుతో పొటిపించడమే అవుతుంది. ఇది విద్యార్థుల శ్రేయస్సుకోసం ఉద్దేశించింది కాదు; తమ రాజకీయ స్వార్థానికి ప్రతిపక్షాలు విద్యార్థులను ఉపయోగించుకోవడమే; నిస్సందేహంగా!

హైదరాబాదుకోను, వాకాడులోనూ ప్రారంభంకానున్న ఇంజనీరింగ్ కాలేజీల ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డికి సంబంధం లేనివైతే, ప్రయివేట్ రంగంలో రెండు కాదు, మూడు కాలేజీలు వచ్చినా, కేపిటేషన్ రుసుం ఇరవై కాదు నలభై వేలు వసూలు చేసినా ప్రతిపక్షంవారికి ఆక్షేపణ వుండేది కాదు, విద్యార్థుల ఉద్యమానికి ఆస్కారం కలిగేది కాదు. మన రాష్ట్రంలో ప్రయివేటు ఇంజనీరింగు కాలేజీ ఇప్పుడే ప్రారంభింపబడడం లేదు; 1976లో విజయవాడలో ప్రారంభమై, 'సమయానుకూలంగా' రేట్లు హెచ్చింపబడుతూ జరుగుతున్నది. దానికి అనుమతి ఇచ్చింది చెన్నారెడ్డి కాదు, ఈనాడు ప్రయివేటు ఇంజనీరింగ్ కాలేజీల స్థాపన వ్యతిరేకాందోళనకు నాయకత్వం వహిస్తున్న వెంగళరావుగారు. సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజికి అనుమతి ఇచ్చినపుడు వ్యతిరేకోద్యమాలు రాలేదు; కనీసం ఒక వ్యతిరేక ప్రకటన కూడా జరగలేదు. వెంగళరావు చేసింది తప్పుకాలేదు; చెన్నారెడ్డి చేసింది స్వార్థపూరితంగా కనబడుతున్నది! ప్రయివేటు రంగంలో ఇంజనీరింగు కాలేజేకాదు, మన రాష్ట్రంలో ఏనాడో కాకినాడలో మెడికల్ కాలేజీ కూడా స్థాపింపబడి, చక్కగా నిర్వహింపబడి, స్థిరపడి, ఆ మధ్య ప్రభుత్వానికి అప్పగింపబడింది. అప్పుడూ దానికి ఎవ్వరూ ఆక్షేపించలేదు. ఈనాటి ఉద్యమం రాజకీయ దురుద్దేశంతో జరుగుతున్నదనడానికి ఇంతకంటె ప్రబలమైన నిదర్శనం ఏమికావాలి?

మన రాష్ట్రంలో ఇంజనీరింగు కాలేజీలు ఎక్కువేమీ అయిపోలేదు. విజయవాడ ప్రయివేటు కాలేజీతో కలిపి ఏడుమాత్రమే వున్నాయి. అదే కర్ణాటకలో 28 కాలేజీలుంటే అందులో 16 ప్రయివేటు కాలేజీలు. ప్రభుత్వ కళాశాలల కంటే ప్రయివేటు కాలేజీలే బాగా పనిచేస్తున్నాయని కర్నాటక ప్రభుత్వం నియమించిన టి. ఆర్. ఎస్. నివేదిక వెల్లడించింది. అటువంటప్పుడు ప్రయివేటు కాలేజీలను ఎందుకు వ్యతిరేకించాలి? ఇప్పుడే వేలమంది ఇంజనీరింగు పట్టభద్రులు నిరుద్యోగులుగా వున్నారు కాబట్టి, ఇక ఇంజనీరింగు కాలేజీలు అవసరం లేదని ఒకకుంటి వాదం. ఇంజనీరింగు చదివితే ఉద్యోగంరాదనుకుంటే, ఇంజనీరింగు సీట్లకు గిరాకి లేకుండాపోవాలి; ఉన్నకాలేజీల్లోని సీట్లే భర్తీ కాకుండా పోవాలి. అట్లా జరగడంలేదు. సీట్లకు ఎగబడుతున్నారు; ఇక్కడ దొరకకుంటే ఇతర రాష్ట్రాలకు పోతున్నారు, మొత్తం ఎంతైనా చెల్లించి వేలకు వేలు డబ్బు చెల్లించడమే కాదు. సిఫారసులు కూడా అవసరమవుతున్నాయి. కర్నాటకలోని మణిపాల్, గుల్బర్గాలకు మన విద్యార్థులు ఎక్కువగా పోతున్నారు. ఆ విధంగా ఇతర రాష్ట్రాలకు పోయే విద్యార్థుల సంఖ్య నాలుగు వందలు పైబడి, వారు చెల్లించే కాపిటేషన్ రుసుం మూడు కోట్ల రూపాయల వరకు వుంటుందని లెక్క. ఈ విధంగా ఇంతమంది విద్యార్థులు, ఇన్ని కోట్ల రూపాయలు బయటకు పోవడం సంతోషమా? ఆ విద్యార్థులకు మన రాష్ట్రంలోనే సౌకర్యాలు కల్పించడం, ఆ ధనం మన సంస్థల అభివృద్ధికి దోహదం కావడం అవాంఛనీయమా?

ప్రయివేటు కాలేజీల్లో ధనవంతులకు మాత్రమే స్థానముంటుందని, పేదవారికి అవకాశం లేదని ఇంకోవాదం. వినడానికి ఇది సమంజసమైనదిగానే తోస్తుంది. కాని ప్రభుత్వ కళాశాలల్లో మెరిట్‌కు స్థానంలేకుండా పోతున్నది. కులప్రాతిపదికగా సీట్లపంపకం జరుగుతున్నది. మెరిట్ వుండీ, చదువుకో గలిగిన శక్తివుండీ సీటురానివారు ఏమి చేయాలి? తాను అగ్రకులంవాడైనందుకు తన రాతను తాను నిందించుకొని పూరుకోవాల్నా! అటువంటివారికి ప్రత్యామ్నాయపు అవకాశాలు అవసరం లేదా? ప్రయివేటు కాలేజీలు వారికి ఉపయోగపడతాయి; వారిలో అసంతృప్తి అసహనము పోగొట్టేదుకోవునా? ఆ అసంతృప్తి జీవులు రేపు ఒక సమస్య కాకుండా సహాయపడతాయి. దానివల్ల పేదవారికొచ్చే నష్టం లేదు. ప్రభుత్వరంగంలో ఇంజనీరింగు కాలేజీలు పెట్టకూడదనేది మా ఉద్దేశం కాదు; ప్రయివేటు కాలేజీలను ప్రతిఘటించడం అర్థరహితమని మా అభిప్రాయం ఆదికవ్య ఆదికం వల మనుకోవడం సముచితంగా వుంటుంది.

విద్యార్థులు ఈ మంచి చెడ్డలన్నిటిని వివేకించుకోవాలి. అప్పుడు రాజకీయ నాయకులు తమను ఏ విధంగా పెడదారి పట్టిస్తున్నారో, దీనివల్ల విద్యార్థి లోకానికి ఎంత ద్రోహం జరుగుతున్నదో గ్రహింపుకు రాగలదు. వారిలో అటువంటి అవగాహన రావాలని మా కోర్కె. ★

నాస్తిక ఉద్యమం అవసరమా?

హేతువాదం పేరుతో నాస్తికత్వాన్ని ప్రచారం చేయడం అనౌచిత్యంగా కన్పిస్తుంది. దేవుడు లేడు అనే సిద్ధాంతాన్ని ఇట్లా ఉద్యమ రూపంలో ప్రచారం చేయవలసిన అవసరమేమొచ్చిందో అసలే అర్థం కాదు. ఆకలి, దరిద్రం, నిరుద్యోగం, వంటి సవాలక్ష సమస్యలతో సతమతమైపోతున్నాడు మానవుడు. ఈ సమస్యలకు దశాబ్దాలుగా అన్వేషణ కాని, పరిష్కారమార్గం దొరకడంలేదు. అసలు అన్వేషణ కూడా ఉపన్యాసాలతో తప్ప యథార్థ జీవితంలో కన్పించడం లేదు. మనిషి మనిషిగా బ్రతకడం నేర్చుకుంటే ఈ సమస్యలు కొంతవరకైనా పరిష్కారమవుతాయి. అందుకు మానవతా దృక్పథం కావాలి. సమాజం ఆ దృక్పథం అలవర్చుకునేందుకు మేధావులు కృషిచేయాలి. ఆ కృషికి సాఫల్యం వుంటుంది.

అయితే దురదృష్టవశాత్తు బాబాల మహిమల ప్రచారం మాదిరే, వారి మీద దుష్ప్రచారం కూడా ఒక వేలం వెర్రి అయిపోయింది. నాస్తికుడనిపించుకోవడం ఒక ఫ్యాషన్‌గా, బాబాల మీద సవాళ్ళు విసరడం హాబీగా తయారైంది కొందరికి. నాస్తికులమని చెప్పుకునే వ్యక్తులలో ఎందరి ఇళ్ళలో దేవుడి పటాలు లేవు? ఇంకెందరు తిరుపతిలో దర్శనం ఇవ్వడం లేదు? ఈ నాస్తికులలో సగం మందిది అబద్ధాల బ్రతుకు, ఆత్మవంచన. ఎవరో ఒకర్ని అనడం కాదిది. సర్వత్రా జరుగుతున్నదే!

జనవాణి

మతం అంటే విశ్వాసం! విశ్వాసం మనిషికి ఊపిరి పోస్తుంది, మానవుడు ఆశాజీవి; ఆశ, నమ్మకం అన్నవి లేకుంటే మనుగడ దుర్భరమవుతుంది, దిక్కుతోచని సమస్య నెత్తిమీద పడినప్పుడు, తననెవరో ఒకరు ఆదుకుంటారని ఆశిస్తాడు, విశ్వసిస్తాడు, వాటిరూపమే దేవుడు, ఆ ఊరటే అతనికి మనశ్శాంతినిస్తుంది. రేపటి కోసం కృషిచేసే ఉత్సాహం కల్పిస్తుంది.

అయితే మతంపేరుతో మూర్ఖత్వం ఏర్పడిన మాట నిజం, కొందరి స్వార్థ ప్రయోజనాలకోసం మతం పెడదారి పట్టింది- పట్టించారు, దానికి పుట్టిన కుక్కమూతి పిందెలే కులమతభేదాలు, వీటినిర్మూలనకు ఎందరో కృషి చేశారు, ఇంకా చేయవలసి వుంది. వీటికన్న ముఖ్యమైంది- ఆర్థిక అసమానత్వం, వర్ణవిభేదాలు, ఆర్థిక అసమానత్వం రూపుమాపడానికి ఇప్పటిమేధావులు కృషి చేయాలి. బాబాలమీద సవాళ్ళు, మతంమీద తెలివి తక్కువ ఆక్రోశను వ్యక్తంచేస్తే సమాజానికి కలిగే మేలేమీ

—కొరవ 7 వ పేజీలో

నాయుడుపేటకు న్యాయం జరిగింది

తాలూకాల పునర్విభజనలో నాయుడుపేటను క్రొత్త తాలూకా చేసినట్లు (నవంబరు, 2) ప్రకటించారు. నాయుడుపేటకు న్యాయం చేసే చర్య ఇది. పూర్వం సమితుల ఏర్పాటులో నాయుడుపేటకు నామం పెట్టి, కొందరు రాజకీయవాదులు తమ స్వప్రయోజనాల కోసం కోట కేంద్రంగా సమితి ఏర్పాటు చేశారు. అప్పట్లోనే ఈ

మేము-మీరు

విషయంపై నాయుడుపేట వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు కూడా! జిల్లాలో నాయుడుపేట ఒక ముఖ్య పట్టణం. అటు తిరుపతికి, ఈ ప్రక్క మద్రాసుకి- నెల్లూరుకు నాయుడుపేట వారధి వంటిది. తాలూకా కాదగిన అర్హతలన్నీ నాయుడుపేటకు వున్నాయి. ఇన్నాళ్ళకైనా దానిని

—కొరవ 7వ పేజీలో

విందు గురించి వద్దు చింత

మురళీకృష్ణ వుంది మీ చెంత!

వంట మాది

వడ్డన మాది

ఆరగింపు అతిథులది

2144 కి ఫోన్ చేయండి

షడ్రుచుల విందు అందిస్తాం!

మురళీకృష్ణ భవన్

స్వీట్స్, సావరీస్, కూల్‌డ్రింక్స్ హోం

మద్రాస్ బస్టాండ్ - నెల్లూరు

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

165 Ltrs Prince

ఆల్విన్ రెఫ్రిజిరేటర్

స్టెబిలైజర్ లేక ఆల్విన్ మిక్సర్ ఉచితం

స్టాకు ఉన్నంతవరకే ఈ అవకాశము.

—సేల్స్ అండ్ సర్వీస్—

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి (ఫోన్: 1212) నెల్లూరు

నెల్లూరుజిల్లాలో సహకార సంయుక్త వ్యవసాయ క్షేత్రాల కథా కమామీషు-1

అంతా అంకెల గారడీయేనా?

"మీ సహకార వ్యవసాయక్షేత్రాలెట్లా పని చేస్తున్నాయి?" అని అడిగారు ఇటీవల ఢిల్లీనుంచి ఒక ఆర్థిక శాస్త్రవేత్త. ఆశ్చర్యపోయాను – ఎక్కడో ఢిల్లీలో వుంటున్న ఆర్థికశాస్త్రజ్ఞుడికి ఇక్కడ, ఈ మారుమూల వున్న సహకార సంయుక్త వ్యవసాయక్షేత్రాల మీద, వ్యవసాయ రంగంలో జరుగుతున్న ఈ నూత్నప్రయోగం మీద ఇంతటి శ్రద్ధాసక్తులెట్లా కలిగాయా, ఎందుకు కలిగాయా అని! అందు

గోపాలకృష్ణ

కాయనన్నారుగా "బహుశా మీకు తెలియదేమో! మీ జిల్లాలో ఏర్పడిన ఈ సహకార వ్యవసాయ క్షేత్రాలు వ్యవసాయరంగం లోనే కాదు, ఆర్థికరంగంలోకూడా ఒక సాహసోపేతమైన ప్రయోగం. అసలు మన సామాజిక వ్యవస్థమీదనే ఇదొక కొత్తప్రయోగం. దీని జయాపజయాల మీద, ఫలితాలమీద ఆర్థికశాస్త్రజ్ఞులెందరో ఆసక్తి కనబరుస్తున్నారు."

సామాజిక ఆర్థిక వ్యావసాయిక రంగాలలో అంతటి ప్రాముఖ్యంవున్న ఈ వ్యవసాయ క్షేత్రాలనుగూర్చి ఏదో ఆషామాషీగా చెప్పుకోవడం, విమర్శించుకోవడం తప్ప, శాస్త్రీయ దృష్టితో విశ్లేషించి, వాటి బాగోగుల నర్థంచేసుకోవడంకానీ, వాస్తవిక దృక్పథంతో అర్థం చేసుకొని వాటి సఫల వైఫల్యాలను బేరీజు వేసుకోవడంకానీ ఇంతవరకు జరగలేదు. సహకార వ్యవసాయ క్షేత్రాలవల్ల హరిజన గిరిజనాది బలహీన వర్గాల జీవన ప్రమాణాలలో కలిగిన మార్పులు, వ్యవసాయరంగంలో జరిగిన పరిణామాలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థమీద– మొత్తం సమాజంమీదనే– దీని ప్రభావం, వీటిపైన సమాజ ప్రభావం..... ఇవన్నీ లోతుకుదిగి శ్రద్ధగా అధ్యయనం చేయవలసిన మౌలికాంశాలు.

ఆ పరిశోధనతోపాటు, సహకార వ్యవసాయ క్షేత్రాల ఈనాటి పరిస్థితి ఏమిటి? దానిమీద ప్రభుత్వం వెచ్చించిన కోట్ల రూపాయలవల్ల కలిగిన ఫలితాలేమిటి? అందులో ఎంత సద్వినియోగమైంది? ఎంత దుర్వినియోగమైంది? ఎన్నిక్షేత్రాలు సక్రమంగా పనిచేస్తూ సత్ఫలితాలను పొందగల్గుతున్నాయి? మిగతాక్షేత్రాలు ఎందుకు విఫలమయ్యాయి? సహకార వ్యవసాయ క్షేత్రాలలో ప్రభుత్వంతంపెట్టిన సహాయక కార్యక్రమాలు ఏ స్థితిలో ఉన్నాయి? ఎన్ని బావులు త్రవ్వించారు? ఎన్ని ఆయిలింజన్లు కొనిచ్చారు? ఎన్ని పంపుసెట్లు బిగించారు? అవి ఎంతకు కొన్నారు? సహకార వ్యవసాయ సంఘసభ్యులైన హరిజన గిరిజనాది పేదవర్గాలవారు ఈ కార్యక్రమం గూర్చి ఏమి తలపోసుకొంటున్నారు? వారు నిజంగానే తమకు మేలు జరిగిందని, తమ చీకటి బ్రతుకుల్లో ఇంత వెలుగు తొంగి చూచిందని భావిస్తున్నారా? ఇన్నాళ్ళకు తమ కాళ్ళమీద తామునిలబడి స్వతంత్ర జీవనం గడపగల్గుతున్నామని సంతోసిస్తున్నారా?

–ఇట్లాంటి ప్రశ్నలు సవాలక్ష ఉన్నాయి? అన్నిటికీ వాస్తవిక దృష్టితో సమాధానాలు వెతుక్కోవలసి వుంది.

o o o

నెల్లూరుజిల్లాలోని సహకార సంయుక్త వ్యవసాయ సంఘాల (Cooperative Joint Farming Societies) కథా కమామీషు సర్వసమగ్రంగా తెలుసుకోవాలంటే, ముందుగా వాటి పుట్టుపూర్వోత్తరాలలోకి పోవాలి ఈ జిల్లాలో మొత్తం భౌగోళిక ప్రాంతం (Geographical area) 32,15,370 ఎకరాలు కాగా అందులో సాగవుతున్న భూమి 8 62,878 ఎకరాలు మాత్రమేనని 1975–76 నాటి ప్లానింగ్, స్టాటిస్టిక్స్ శాఖీయుల లెక్కపక్కలు తెలియజేస్తున్నాయి. అంటే ఈ జిల్లాలోని మొత్తం భూమిలో 26 3 శాతం మాత్రం సాగవుతూందన్నమాట. జిల్లాలో అడవులు, కంచెలు, తోటలగిటల వగైరా లన్నీ పోను 4,82 859 ఎకరాలు–అంటే 15 శాతం–బంజరుగా వుందనికూడా వారు లెక్క తేల్చారు.

మరి ఇంతభూమి వృథాగా పోవడానికి కారణమేమిటని పరిశీలిస్తే, భూమిని వ్యవసాయానికి లాయకీ చేసుకొనే ఉత్సాహం, ఆర్థిక స్తోమత కొరవడడమేనని ఆర్థిక శాస్త్రజ్ఞులభిప్రాయపడుతున్నారు ప్రభుత్వం అది పనిగా పేదసాదలకు బంజరు భూములకు పట్టాలు పంచిపెడుతున్నా, అది కాగితాల పంపకంగానే ఉండిందేకానీ, పొలాలు సాగయ్యేవికావు; పేదల బ్రతుకులలో పంట పండేదికాదు. తమకు ఇచ్చిన పొలాల్లోకి ప్రవేశించడానికే పేదలు భయపడ్తుండేవారు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం తొలిసారిగా 1971 లో సహకార సంయుక్త వ్యవసాయ క్షేత్రాలను ప్రారంభించి ప్రభుత్వంనుంచి పొలాలను పొందిన హరిజన గిరిజనాదులను సహకారసంఘాలుగా సమీకరించి, వారికి సమష్టిగా భూములు దఖలుపరచి; వారి వ్యవసాయావసరాలను తీర్చడానికి పూనుకొంది. ఆ విధంగా 1971లో జిల్లాలో 20 సంఘాలు ఏర్పడ్డాయి

ఐతే అవి అంతంతమాత్రంగానే పని చేశాయి. వాటి తీరుతెన్నులను పరిశీలించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం నియమించిన ఒక కమిటీ తీవ్రమైన అసంతృప్తి వెల్లబోసింది. ఆ ఇరవై సంఘాలలో ఏడింటికి అసలు సెంటు భూమికూడా లేదట; మిగతా 13 సంఘాల ఆధీనంలో 3237 ఎకరాలున్నాయట ఐతే అవికూడా నిద్రాణంగా నిస్తబ్దంగానే ఉన్నాయని ఆ కమిటీ పేర్కొంది.

ఈ తొలి వైఫల్యాన్ని దృష్టిలో పెట్టుకొని తిరిగి 1974లో జిల్లాలో సహకార సంయుక్త వ్యవసాయక్షేత్రాల స్థాపన ప్రారంభమైంది. ఆనాటి జిల్లాకలెక్టరు శ్రీ అర్జునరావు ఈ వ్యవసాయ క్షేత్రాలకు సృష్టికర్త. ఆయనకు హరిజన గిరిజనాది వర్గాలపట్లవున్న ఆదరాభిమానాలేకాక, వారి అభ్యున్నతికోసం ఆయనలోని ఆశయ

–కొనసాగింపు 8వ పేజీలో

ఎంత బాగున్నాయి ఈ అంకెలు?

మొత్తం స. స. వ్య. క్షేత్రాలు	:	842
మొత్తం భూమి	:	ఎకరాలు 1,32,682
మొత్తం ఖర్చు	:	రు 6,33 25,988
మొత్తం సంఘసభ్యులు	:	76,029
త్రవ్వించిన బావులు	:	3,102
ట్రాక్టర్లు	:	8
ఎద్దులు	,	4,378
గొర్రెలు	:	2,681
పక్కా భవనాలు	,	148
పొగాకు బార్నులు	:	139
త్రవ్వించిన చెరువులు	:	21

భవన నిర్మాతలు ఎన్నుకునేది

చార్మినార్

ఆస్‌బెస్టాస్ సిమెంట్

ఫోరియా రేకులు

O మన్నికైనవి
O వాతావరణంతంత తట్టుకొనగలవి
O అగ్నిని నిరోధించగలవి
O అదా అయినవి

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్

అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎనిమిది కేయిందుకున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

★ M/s వాకివర్ల పీరయ్య. సంతపేట, నెల్లూరు
★ M/s దేవిశెట్టి నమ్మాళ్వార్‌శెట్టి కోవూరు, నెల్లూరుజిల్లా
★ M/s రావ్ అండ్ కుమార్ 9-238 ట్రంకురోడ్డు, నెల్లూరు
★ M/s సప్తాద్రి ఏజన్సీస్ 608-18 శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు
★ M/s టంగుటూరి గురవయ్య అండ్ కో; కావలి నెల్లూరుజిల్లా
★ M/s ఎం. రామకృష్ణారెడ్డి అండ్ కో., గూడ్సు షెడ్డు ఎదురుగా, గూడూరు– నెల్లూరుజిల్లా,
★ M/s ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోను: 2
★ M/s లక్ష్మీ ట్రేడర్సు కో; సంతపేట, నెల్లూరు
★ M/s రహీం టింబర్ డిపో; బస్టాండుదగ్గర, నాయుడుపేట, నెల్లూరుజిల్లా

గ్రంథ సమీక్ష

నిర్వచన కంద రామాయణము

కృతికర్తలు అనపల్లి సుబ్బరామిరెడ్డి నాపూరు రామయ్య. క్రౌను 2+114 పుటలు– వెల: రు 6-00 లు.

నిర్వచనోత్తర కంద రామాయణము కృతికర్త: అనపల్లి సుబ్బరామిరెడ్డి క్రౌను 28 86 పుటలు–వెల రు8-00లు, పుస్తకములకు: శ్రీ అనపల్లి సుబ్బరామిరెడ్డి, కుమ్మర వీధి– గూడూరు, నెల్లూరుజిల్లా.]

ప్రాదేశమాత్ర పరిధిలో ఇమిడి ముద్దులు మూటగడుతూ పండిత పామర రంజకంగా వెలువడిన నిర్వచన కందరామాయణముల సంఖ్య మిక్కిలి తక్కువ. వాటిలో శ్రీ అనపల్లి సుబ్బరామిరెడ్డి సంగ్రహ రామాయణములు రసమయ రచనలు.

రెడ్డిగారు జాతీయోద్యమ యోద్ధగా, సాహితీవేత్తగా, కవిపండిత పోషకునిగా పేరు గడించారు; ఈ కందరామాయణ కృతిద్వయ రచనా మూలమున కవియశ మార్జింప గలిగినారు.

గూడూరు పట్టణంలో కవితావల్లరిని ప్రోదిచేసిన రసజ్ఞమూర్ధన్యులలో ఏతద్రణశీలి శ్రీ సుబ్బరామిరెడ్డి ప్రథమగణ్యులు.

రామాయణ మహాభారతములు భారత జాతీయ స్వరూప ప్రతిబింబాలు, దేశభాషలన్నింటిలో శ్రీరాముని భవ్యచారిత్రము వర్ణించు రచనలు కొల్లలు. జానపద సాహిత్యంమొదలు సంప్రదాయ సారస్వతం వరకు సకలప్రక్రియల్లో రామకథ వెలువడింది; నిత్యనూతనంగా వెలువడుతూనే వున్నది

"పెలయగ రామాయణ కథ
తంకొని విన వారు వినునె తక్కినకథలన్
కలుకొరుల రొద సైరునె
కలకంఠధ్వనులు వినెడు కర్ణములెందున్?"

రామాయణేతర కథాలాపాలు కాకులరొద గాని కలకంఠరుతాలు కావనడంలోనే రామాయణం పట్ల రెడ్డిగారి భక్తితాత్పర్యాలెట్టివో వెల్లడి కాగలవు.

డా. సి. నారాయణరెడ్డిగారన్నట్లు 'కూలంకషను కూడాలో బంధించిన రీతిగ' నన్నయకు సహోదరమైన ప్రసన్నమధుర శైలిలో శ్రీ రెడ్డి తనమిత్రమైన నాపూరు రామయ్యగారితో కలిసి 563 పద్యాలలో పూర్వరామాయణాన్ని విరచించారు. కందము పీరి చేత మాకందముగా చవులూరించింది.

గుంటూరు శేషేంద్రశర్మగారు 'తెలుగు దేశంలో రామాయణం బాలబాలికలకు మిక్కిలి సన్నిహితమైన సులభశైలి, ప్రౌఢవయస్కులకు హృద్యమైన కథశైలి కలిసి ఇంతవిశిష్టరూపంతో ఇంతవరకూ రాలేదు" అని శ్లాఘించారు.

దీపాల పిచ్చయ్యశాస్త్రి, పుతలపట్టు శ్రీరాములురెడ్డి, తుమ్మల సీతారామమూర్తి చౌదరి వంటి విద్వన్ముఖ్యులు పీఠికవితను ప్రశంసించారు. కాని వీరి రామాయణంలో ఇతరకాండలకంటె పద్యధారాహార్యంలోనే గాక గుణపాకత్యంలోగూడ యుద్ధకాండమే మిన్న. అట్లా రచన చేయ వలెనంటే

–కొరకు 11వ పేజీలో

అల్లూరులో మళ్ళీ నిప్పు రగులుకొంటూంది!

దాదాపు నెంతోతాల క్రితం అల్లూరులో చెంరేగిన ద్వేషరోషాల జ్వాలలు శాంతిం చాయని అనుకున్నాము—నీ, ఆ మంట లింకా రాజుకుంటూనే ఉన్నాయి; లోలోపల రగుల్కొంటూనే ఉన్నాయి అవి ఎప్పుడు భగ్గుమని గ్రామాన్ని బుగ్గిచేస్తాయోనని గ్రామస్థులు బిక్కు బిక్కు మంటున్నారు మొన్న 2 తేది ఉదయం అల్లూరు మరొక సారి రణరంగమైంది వెంట్రుకవాసిలో తప్పిపోయిందిగానీ, లేకపోతే ఏ పాతిక ప్రాణాలైనా గాలిలో కలిసి పోయుండేవే.

చిలికిచిలికి గాలివాన అయిందంటారే అట్లా జరిగింది. అంతకు రెండు రోజుల ముందు—31 తేది—బుల్లా రమణారెడ్డి పొలములో మడవలవద్ద ఏదో చిన్నతగాదావచ్చిందట ఆగొడవలో కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డివర్గానికిచెందిన ఒకామెను ఎవరో చేత్తో నెట్టారట అందుకు ప్రతీకారంగా ఆమెబంధువులు బుల్లా వారిమనుషుల్ని కొట్టారట ఇక అక్కడి నుంచి ప్రారంభమైంది, మర్నాడు ఇరు వర్గాల వారు చేతులు కలుపుకున్నారట. అంతటితో పోనివ్వకుండా అమర్నాడు—2 తేది ఉదయం— బుల్లావారి మనిషి నొకర్ని కొట్టారట. దాంతో ఆవేశకావేషాలు కట్టలు త్రెంచుకొని ఉరికాయి, బుల్లావారికి చెందిన పదిపదిహేనుమంది రమణారెడ్డి ఇంట్లోచేరారట. అది ఆదినారాయణరెడ్డి మనుషులకు తెలిసిపోయింది. ఇంకేముంది? వక్కొకరెం డువందలమంది ప్రోగై, కత్తులు కటార్లు, బరిసెలు గొడ్డళ్ళు వగైరా మారణాయుధాలతో స్వైరవిహారం చేస్తూ, రమణారెడ్డి ఇంటిమీదికి పోయారట

ఈలోగా సబ్ ఇన్స్పెక్టరు, రిజర్వుడు పోలీసు అక్కడికి వెళ్ళి ఆ మూకను వెనక్కు పొమ్మన్నారట. ఐతే వాళ్ళు అప్పటికే రాళ్ళుగిళ్ళు పోగుచేసుకొని యుద్ధానికి సిద్ధంగా వున్నారట; ఎస్. ఐ పొమ్మన్నా పోలేదట పోకపోతే కాల్పులు తప్పవని అదలించి బెదిరించి, ఎట్లాగో వాళ్ళనక్క [illegible] చేశారట.

ఇదా [illegible] తుండగా, మరొక వైపు [illegible] సరివన్నం దుమంది [illegible], [illegible] విహారం చేయడం మొదలు పెట్టారట. ముందు నలగట్ల వెంకారెడ్డి ఇంటికి వెళ్ళారట. అక్కడ గట్టి కావలా వుండడం చూసి వెనక్కు మళ్ళారట. దారిలో బీరాల కొండయ్య అనే వృద్ధుడు ఎదురైతే అతణ్ణి తలా ఒక దెబ్బ వేశారట. ఇంతలో వల్లం రెడ్డి కృష్ణారెడ్డి అనే మిల్లు యజమాని కన బడే సరికి అతనూ ఆదినారాయణరెడ్డి వర్గవాడై విరోధి కిట్టంగా కొట్టకపోగాక, బరిసెలతో కాళ్ళు చెక్కేశారట. అతని ప్పుడు నెల్లూరు పెద్దాస్పత్రిలో కోలుకొంటున్నారు

ఇదంతా ఉదయం 7.30 నుంచి 9.30 లోగా జరిగిపోయింది. అప్పట్నుంచి రెండు రోజులపాటు అల్లూరు వల్లూరు మాదిరి తయారైంది. జనం వీధిలోకి రావడానికి భయపడ్డారు అంగళ్ళు గింగళ్ళు పూర్తిగా మూతపడ్డాయి: సినిమాహాళ్ళు మూగబోయాయి. ఊళ్లో 144 సెక్షన్ విధించారు. వీధులు నిర్మానుష్యంగా, నిశ్శబ్దంగా, విరామయంగా కన్పడ్డాయి. నిన్న మొన్న నుంచి కాస్త మామూలుగా జనం తిరుగుతున్నారు; పరిస్థితి యథాస్థితికి వస్తూంది.

ఊళ్లో నాయకులెవరూ లేరు. రాకింగ్ సాగుతోంది అష్టారాజ్యమైపోయింది. మొన్నటి సంఘటనలో స్వైరవిహారం, దవ్వ రన్నం అంతా ఈరౌడీ మూకలదే. నాయకులనబడే వారిచేతుల్లోంచి పరిస్థితి ఎప్పుడోజారిపోయింది అదుపు తప్పిపోయింది. రౌడీమూకలు అదను దొరికితేచాలు విజృంభించి భీతావహవాతావరణాన్ని సృష్టించి అల్లూరును అల్లకల్లోలంచేస్తున్నాయి.

—కొరకు 12వ పేజీలో

జిల్లావార్తలు



స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఊరేగింపులో—పెద్దచెరుకూరు జనతాంప్రదర్శన

స్త్రీలో మార్పు వస్తేనే సమాజంలో మార్పువస్తుంది

ఆదివారంసాయంత్రం;టౌన్‌హాల్లో జనం కిటకిటలాడిపోతున్నారు. బయట ఆహూతు వర్యులకు స్వాగత తోరణాలు కన్పించడం లేదు, [illegible] తారల తళుకు బెళుకు సూచ [illegible] కనువిందు [illegible] ముఖులు [illegible] భ్రాంతి కల్పించే విద్యు [illegible] లంకరణలు లేవు....ఇవేవీ లేకున్నా హాలు నిండిన జనం.

నెల్లూరులో సభ పెట్టడంకన్నా, జనాన్ని తీసుకరావడం తలకుమించిన పని సినిమారాక కాకుంచే స్వామీజీ— వీళ్ళిద్దరే నెల్లూరీయులకు సభలలో ఆయస్కాంతాలు. వారి సభలకు తొడతొక్కిడి జనం తథ్యం. సాహిత్య సభలలో ముందు వరస బెంచీలు నింపేందుకే నిర్వాహకులకు తలప్రాణం తోకకొస్తుంది. ఈ మధ్య రాజకీయ నాయకుల సభలకు కూడా ఈ 'జనం కరువు' తప్పడంలేదు— ట్రాక్టర్లతో తోలితే తప్ప! ఇంక ఇతర విషయాలపై జరిగే చిన్న చిన్న సభల సంగతి సరేసరి: ఉపన్యాసకులు తప్ప శ్రోతలు వుండరు

మరి ఇటువంటి సభా నిరాసక్త పట్టణంలో ఆనాటి ఆదివారం అంత జనాన్ని ఆకట్టుకొన్నా సభ ఇంకేమిటో చెప్తే ఆశ్చర్యపోతారు— అది హేతువాద సభ. అక్టోబరు 28, నవంబరు 4 తేదులలో జరిగిన హేతువాద సభలకు జనం విప రీతంగా వచ్చారు; పొల్లుపోకుండా చెప్పిన వన్నీవిన్నారు; సభ ఆసాంతం ఒక్కరు కూడాలేవలేదు.

అయితే విన్న వాళ్ళు అందరూ, వచ్చిన జనం అంతా మూక ఉమ్మడిగా మూఢాచారాలను, అంధవిశ్వాసాలను మంగళం పాడతారని అనుకోవడం భ్రమ. కొంత మందైనా కొత్త కోణంలో ఆలోచించడానికి తెలియని తమ విశ్వాసాల పట్ల అనుమానం కలగడానికి హేతువాద సభల వల్ల అవకాశం కల్పించడం, వాళ్ళలో అన్వేషణ కల్గించగలగడం, ఇవి రెండూ హేతువాద ఉద్యమానికి చెప్పుకోదగిన విజయాలు.

సభలు సమావేశాలు

28 తేది సభకు డాక్టర్ ఇ. రంగా పాలరెడ్డి అధ్యక్షించారు. మద్రాసు హేతువాదసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సూర్యనారాయణ, కోశాధికారి శ్రీమతి సునందరు మాట్లాడారు.

"హేతువాదంఅంటే స్వంతంగా ఆలోచించి, స్వయంనిర్ణయాలకు రాగలగడం; ఇతరులు చెప్పినదే వేదం అనుకోకుండా, దానిని తర్కించుకొని సత్యాన్నిశోధించి ఆచరించడం హేతువాదం', 'భయం, అజ్ఞానం స్వార్థం—ఈ మూడింటివలన మూఢనమ్మకాలు పుడుతున్నాయి; వీటిని నిర్మూలించాలి అందుకు హేతువాదం అలవర్చుకోవడమే మందు" అన్నారు సూర్యనారాయణగారు. తర్వాత శ్రీమతి సునందర స్త్రీలు హేతువాదసంఘాలను ప్రత్యేకంగా ఏర్పరచుకోవాలని, సాంఘికంగా, ఆర్థికంగా పురుషులతో సమానమైనహక్కులు సాధించుకోవాలని చెప్పారు.

4 తేది సభలో నాస్తిక ఉద్యమంలో కాకలుదీరిన లవణం దంపతులుమాట్లా

—కొరవ 10వ పేజీలో

నలభై ఏళ్ళుగా బానిస బ్రతుకులు గడుపుతున్న ఉదయగిరి నిర్భాగ్యులు!

ఇండియా దటీజ్ భారత్‌లో—ఈ సర్వ తంత్ర స్వతంత్ర భారతావనిలో— ఇంకా బానిసబ్రతుకా? స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను రాజ్యాంగ హక్కుగా అనుభవిస్తున్న ఈ సోవరిన్ డెమొక్రటిక్ రిపబ్లిక్‌లో ఇంకా సంకెళ్ళబ్రతుకా? స్వాతంత్ర్యం మాజన్మ హక్కని ఎలుగెత్తి చాటినఈపుణ్యభూమిలో ఇంకా బందీ బ్రతుకా? నమ్మశక్యంకాని మాటఇది. కానీనమ్మకతప్పని మాటకూడా ఇదే.

సరిగ్గా నలభైఏళ్ళనాడు - 1939లో- ఉదయగిరి ప్రాంతంలో దాదాపు ముప్పయి నిరుపేద కుటుంబాలకుచెందిన నిర్భాగ్యులమీద 'నేరస్థజాతి' అనే నక్కారుముద్రవేసి వారిని శాశ్వతబానిసలుగా ప్రకటించిందానాటిపరాయిప్రభుత్వం. ఆప్రభుత్వంపోయి దేశానికి స్వాతంత్ర్యమనబడేదివచ్చి, తెల్లదొరలబదులు నల్లదొరలు పాలనకువచ్చినా 'ఆ నేరస్థజాతి' బానిసత్వంతీరలేదు; శృంఖలాలు వీడలేదు.

1939 డిసెంబరు 31 తేదీన కొన్ని కఠిన నిబంధనలతో ఆ 'నేరస్థజాతి' ఉదయగిరి కొండమీదపల్లెలో సెటిలర్స్‌గా స్థిరనివాస మేర్పరచుకునేట్లు చేసిందానాటి ప్రభుత్వం. వారికి ఉదయగిరి దుర్గంలో 300 ఎకరాలు 'దయతో' ఇచ్చారు అప్పటి ప్రభువులు ఆ భూమిని ఏలిన వారు తమసొత్తం పచ్చినప్పుడు ఊడబెరుక్కోవచ్చునట అది అప్పటి 31 కుటుంబాలకేగానీ, వారివారసులకు ఎటువంటి హక్కువుండదట. సెటిల్మెంటులోకికొత్త వారినెవర్నీరానివ్వకూడదట. ఆకాలంనాటికి నేటికి ఏనాటికి పర్మాకువారిదేకానీ, మన్నె వాడికి ఎటువంటి హక్కువుండదట అన్నిటికంటే చిత్రమైన షరత్తేమిటంటే, ఆ సెటిలర్లు మేకల్నికానీ, గొర్రెల్నికానీ, పెంచుకోకూడదట ఇంటికి రెండులెక్కన 62 పశువులమాత్రం ఉంచుకోవచ్చునట.

> **ఇదీ స్వతంత్ర భారత దేశం**

ఇన్ని నిబంధనలతోపాటు కొన్నివిధులుగా పెట్టారీ నిరుపేదలమీద ఉదయగిరి దుర్గంబాట్లకు, దాంతోబాటు రిజర్వుఅడవి- ఈరెండిట్నీ ఆసెటిలర్లు వేయికళ్లతో కాపాడాలట ఎవరైనా అక్రమంగా అడవిలోకొట్టుకొట్టినా, పశువుల మేపుతున్నా, వెంటనే అధికారులకు తెలియచేయడం సెటిలర్ల బాధ్యతట అట్లా తెలియజేయకపోతే, ఆనేరం చేసిన వారినంగతిదేవుడెరుగ్గానీ ముందు ఈ సెటిలర్లమీద కేసులుపెడ్తారట- ఇవన్నీ ఆనాటి షరత్తులు. అయితే ఈషరతులన్నిట్నీ తుచతప్పకుండా అమలు జరిపారా? జరిపివుంటే ఆసెటిలర్లింతకాలం అక్కడే నిలవగలిగివుండేవారా?- అంచే అదివేరేవిషయం.

ఏమైతేనేం ఈ కఠిన నిబంధనలతో ఆనాడు 18 ముత్తరాజ కుటుంబాలు, 13 మాదిగ (అప్పటికింకా హరిజనులనే మాట వాడుకలో లేదు) కుటుంబాలు కొండ మీది పల్లెలో స్థిరపడ్డాయి. తర్వాత ఎనిమిదేళ్ళకే ఈ దేశానికి 'స్వాతంత్ర్యం' వచ్చిందన్న సంగతి ఆ సెటిలర్లనబడే వారికి ఈ నాటికి తెలియదు. వాళ్ళు ఇప్పటికీ నలభయ్యేళ్ళనాడు బ్రిటిష్ పాలకులు వేసిన 'నేరస్థజాతి' అనే ముద్రతోనే, ఆ ప్రభువుల 'మహోదార్యం' తో ప్రసాదించిన బానిస బ్రతుకునే గడుపుతూ; తమ సొంతం కాని, తమకెట్లాంటి హక్కూ లేని భూమికి రక్తం ధారబోసి చిప్పెడు గింజలు పండించుకొని కడుపు నింపుకొంటున్నారు. ఆనాడు 31 కుటుంబాలతో ఏర్పడిన సెటిల్మెంట్ ఇప్పుడు 60 కుటుంబాలైంది సంఖ్య పెరుగుతున్నా సౌకర్యాలు పెరగడం లేదు. నలభయ్యేళ్ళనాడు ఎటువంటి జీవితంతో అక్కడ స్థిరనివాసమేర్పరచుకున్నారో ఈనాడూ అటువంటి జీవితమే

—కొరవ 10వ పేజీలో

సంస్మరణ

1974 వ సంవత్సరం
నవంబర్ 11 వ తేదిన
మమ్ములనందరిని
దుఃఖసాగరమున
ముంచి
దివంగతులైన
కీ॥ శే॥ టి. వి. రమణారెడ్డి
గారికి



శ్రద్ధాంజలి ఘటిస్తూ
—కుటుంబ సభ్యులు

నెల్లూరు ముచ్చట్లు
విమర్శకుడు

బంద్ అనిపించలేదు!

పోలీస్ అత్యాచారాలకు నిరసనగా అఖిలపక్ష కమిటీవారు 8 తేదీ రాష్ట్రవ్యాప్త బంద్ చేస్తామన్నారు కానీ, మన జిల్లా మాత్రం ఆ బంధనంలో చిక్కుకోలేదు ముందురోజు సాయంకాలం మైక్‌లో ఊదరపెట్టినా, ఆరోజు ఎందువల్లనో ఎవరి పాటికి వారుండిపోయారు. అందువల్ల ఒక్క ఆర్.టి.సి. బస్సులు తప్ప మిగతావేవీ బంద్ కాలేదు; పాటకజనం చిమతలంకాయంతకూడా స్పందించలేదు.

ఆపక్ష తరఫున చిన్న ఊరేగింపుతో నాయకులు కలెక్టరాఫీసుదాకా వెళ్ళి, కలెక్టరుకొక వినతిపత్రం ఇచ్చి వచ్చారు. ఆ పత్రంలో పోలీసుల అత్యాచారాలకు నిరసన తెల్పడమేకాక, చెన్నారెడ్డి రాజీనామా చేయాలనికూడా కలెక్టర్ను కోరారట. బంద్‌లో ప్రతిపక్షాల అసలు స్వరూపం అదీ! వీరికి ప్రధానం పోలీసు అత్యాచారాల నిరసనకాదు; చెన్నారెడ్డి రాజీనామా చేయడం.

ఇంజినీరింగ్ కాలేజి వివాదం - వినాదం

అదేమి దౌర్భాగ్యమో, మనజిల్లాలో ఏది స్థాపించబోయినా, ఏ మంచి చేయబోయినా అదొక వివాదం కావడం, రాజకీయ వివాదం కావడం సర్వ సాధారణమైపోయింది. అంత పెద్ద సోమశిల నే జిల్లా అంతటికీ ప్రాణప్రదమైన ఆ సోమశిలనే వివాదాస్పదం చేశారు కదా; ఇక మిగతా వాటి దొకలెక్కా పక్కా?

6 తేదీ సర్వోదయ కాలేజి, వి ఆర్ కాలేజిల ముందు గురువారాల వేసి, అఖిల భారతీయ విద్యార్థిపరిషత్ తరపున కాసేపు రిలేనిరాహార దీక్షలు చేశారు. తర్వాత 8 తేదీ టౌన్‌హాల్లో రాష్ట్ర విద్యార్థుల సదస్సు ఏర్పాటు చేశారు. డొనేషన్ కాలేజిలకు అనుమతి రద్దుచేయాలని, ప్రభుత్వమే వెనుకబడిన ప్రాంతాల్లో ఇంజినీరింగ్ కాలేజీలు స్థాపించాలని; సిద్ధార్థ కాలేజిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, శ్రీవాణి తీర్మానాలు చేశారు.

విద్యార్థులు తమ ఆందోళనకు వివిధ రాజకీయ పక్షాలకు చెందిన తమ్మినేని ఇందిరా కాంగ్రెస్ శాసన సభ్యులు, ఇద్దరు శాసనమండలి సభ్యులు, ఒక రాజ్యసభ సభ్యుడు సంయుక్తంగా మొన్న ఒక ప్రకటన చేశారు. ఇంజినీరింగ్ కాలేజిని వ్యతిరేకంగా అక్కడక్కడా చెలరేగుతున్న ఆందోళన వెనుక కొన్ని రాజకీయవర్గాల అదృశ్యహస్తం వుందని; వారు తమ స్వార్థప్రయోజనాలకోసం విద్యార్థులను రెచ్చగొట్టి ఆందోళనకు పురిగొల్పుతున్నారని; విద్యారంగములో ఎంతో వెనుకబడివున్న మనజిల్లాకు ఇంజినీరింగ్ కాలేజిరావడం సంతోషకరమనీ అంటూ విద్యార్థులు తమ ప్రయోజనాలకు విరుద్ధంగా తామే వ్యవహరించకూడదని కోరారు.

ఈరోజు (8 తేదీ) ఉదయం వాకాడు ఇంజినీరింగ్ కాలేజి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల చైర్మన్, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలర్, ఇంజినీరింగ్ విద్యాప్రవీణుడు శ్రీ టి ఆర్. దాస్ ఆ పి వ అతిథిగృహంలో పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి, ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజిల పూర్వాపరాలను వివరించారు.

దాస్‌గారు ఇటీవలం కర్నాటకలోని ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజిలమీద దర్యాప్తు జరిపారట. అక్కడ ప్రయివేటు రంగంలో 18, ప్రభుత్వ యాజమాన్యంలో మూడు ఇంజినీరింగ్ కాలేజిలున్నాయట. అధ్యాపకుల బోధన వగైరాల్లోనే, పరికరాలు భవనాల విషయంలోకానీ, ఏ విధంగా చూచినా ప్రయివేటు కాలేజిలు ఎంతో మెరుగ్గా ఉన్నాయట. ఈ పదేళ్లలో కర్నాటకలోని ఇంజినీరింగ్ కాలేజిలకు మన విద్యార్థులు కట్టిన డొనేషన్లతో ఈపాటికి రాష్ట్రంలో ఆరు ఇంజినీరింగ్ కాలేజిలు స్థాపించుకొని వుండవచ్చునన్నారాయన. ప్రయివేటు యాజమాన్యంలో ఇంజినీరింగ్ కాలేజిలు పెట్టడమే విద్యార్థులక్ష్యమంచిదని, దానిమీద ఆందోళన అనవసరమని తేల్చారాయన. అసలు ప్రయివేటు రంగంలో కాలేజిలను నిషేధించే అధికారం కేంద్ర ప్రభుత్వానిదే కానీ, రాష్ట్ర ప్రభుత్వానికి లేదని చెప్పారాయన. ఈ సంగతి తెలిస్తే, విద్యార్థులను రెచ్చగొడుతున్న నాయకమ్మన్యులు దొంగకు తేలు కుట్టినట్లుంటారేమో!

ఏమైనా ఈ ఆందోళనవల్ల నష్టపోయేది విద్యార్థులేకానీ, కాలేజి యాజమాన్యంకాదు, రాజకీయనాయకులంతకంటేకాదు.

గ్రంథాలయ సభలు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14 తేదీ నుంచి 20 దాకా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరుగుతాయి, అందరూ రండి — అని గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎల్. హరిశ్చంద్రారెడ్డి పిలుస్తున్నారు.

విప్కో గొడవ

విప్కో సెల్సుఫ్యాక్టరీలో కమ్యూనిస్టుల ఉత్రిద్యూనియన్‌కు చెందిన కార్మికులు 7 తేదీ సమ్మెచేశారు. లోగడ శ్రీ ఎల్. వి కృష్ణారెడ్డి నాయకత్వంలో ఐ.ఎన్.టి.యు.సి. చేసుకున్న ఒప్పందం కార్మికులకు నష్టదాయకమని; తమ యూనియన్లు కూడా యాజమాన్యం గుర్తించాలని వారి కోర్కెలు. మార్క్సిస్టు లెనినిస్టు శ్రీ ఎస్. వి. కృష్ణయ్య, సి.పి.ఐ. శ్రీ వద్దూరు రామకోటయ్య ఈ సమ్మెకు నాయకులు. విప్కోలో నిజానికి పనిచేసేమంది సంఖ్యాబలం వున్న కార్మిక వర్గంకాదు. వినా ఆరోజున సమ్మెచేసి, ఒక్కకార్మికుడైనా ఫ్యాక్టరీలోకి ప్రవేశించకుండా చేయగలిగారు.

ఈసారి ఎందువల్లనో పోలీసు మహాపకడ్బందీగా వుంచింది. మధ్యాహ్నందాకా సమ్మెసాగినతర్వాత ఫ్యాక్టరీ ప్రాంతంలో 144 సెక్షన్ ప్రకటించి, గుంపును చెల్లాచెదరు చేయడంతో సమ్మెలో పాల్గొనవారంతా యథేచ్ఛగా ఫ్యాక్టరీకి వెళ్ళగలిగారు. ఎస్. వి. కృష్ణయ్య, రామకోటయ్య వగైరా దాదాపు నలభైమందిని అరెస్టు చేశారు.

ఎస్. వి. కృష్ణయ్య అరెస్టుతో మర్నాడు టౌన్లో కొంత ఉద్రిక్తత ఏర్పడింది. ప్రయివేటు బస్సు కార్మికులు సమ్మెకుదిగారు; వారితోపాటు రిక్షా కార్మికులుకూడా సమ్మె చేశారు. బస్సు కార్మికులు ఊరకే సమ్మె చెయ్యడంకాదు; బస్సుల్ని తీసుకొచ్చి నడిరోడ్డులో నిలబెట్టేసి ట్రాఫిక్ బందుకూడా చేశారు. టౌన్‌హాలు దగ్గర్నుంచి మద్రాసు బస్టాండుదాకా రోడ్డు పొడవునా అడ్డదిడ్డంగా బస్సులు నిల్చిపోయాయి. టౌన్‌హాలువద్ద కాసేపు రాళ్ళు విసరడంకూడా జరిగింది. బస్సు కార్మికులేకాదు; టౌన్లోని అసాంఘిక అరాచక శక్తులుకూడా ఇందులో చొరబడి పరిస్థితిని అదుపు తప్పించడానికి ప్రయత్నించారు. ఐతే మధ్యాహ్నానికి కృష్ణయ్యను బెయిల్‌మీద విడుదల చేయడంతో పరిస్థితి శాంతించింది.

నిషేధాజ్ఞలు ఉల్లంఘించారనే కారణంతో 8 తేదీ ఉదయం రామకోటయ్యను అరెస్టు చేశారు. ఆయనన్ని పోలీసులు నానా దుర్భాషలాడారట; ఆ కారణంగా ఆయన జైల్లోనే నిరాహారదీక్ష చేస్తున్నాడట.

నిన్న, ఈరోజు ఫ్యాక్టరీ వద్ద గొడవ లేమీలేవు. కృష్ణారెడ్డి యూనియన్‌కు చెందినవారందరూ పనికిహాజరవుతున్నారు. ఫ్యాక్టరీ యథాప్రకారం జరుగుతూంది.

కార్మికులు తమ న్యాయమైన కోర్కెల కోసం సమ్మె చేయవచ్చు; పోరాడనూ వచ్చు. కాని వారినడ్డంపెట్టుకొని రాజకీయకులు రంగంలో జొరబడి ఉద్రిక్త పరిస్థితులు కల్పించడం, కార్మికుల సమ్మెను కార్మికులవరకేకాక, ఏదిభో రాటాలకు తీసుకరావడం మంచిదికాదు; ఎవరికీ శ్రేయస్కరంకూడా కాదు.

లోక్‌దళ్

జిల్లా లోక్‌దళ్ సమావేశం శ్రీ బెజవాడ పాపిరెడ్డి అధ్యక్షతన 8 తేదీ పందా పేటలో జరిగింది. రాష్ట్ర లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న హాజరయ్యారు. ఇతర తీర్మానాలకేమొచ్చెకానీ, గమనించదగిన తీర్మానం ఒకటుంది. పార్లమెంటు ఎన్నికల్లో ఒంగోలు స్థానానికి లోక్‌దళ్ అభ్యర్థిని నిర్ణయించవలసిందిగా హైకమాండును కోరుతూ తీర్మానించారు. అంటే పాపిరెడ్డిగారికి పోటీ చెయ్యాలనే ఆలోచన ఇంకావుండవచ్చునుమాట.



బస్సు కార్మికులు 8 తేదీ వి. ఆర్. కాలేజిదగ్గర రోడ్డుకు అడ్డదిడ్డంగా పెట్టిన బస్సులు

బాస్కెట్‌బాల్

బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8 తేదీ వి. ఆర్. కాలేజి మైదానంలో నాల్గవ అంతర్ జిల్లా బాస్కెట్‌బాల్ టోర్నమెంట్స్ ప్రారంభమయ్యాయి. కలెక్టరు శ్రీ మునీశ్వర్ ప్రారంభించారు; ఎమ్మెల్యే శ్రీ కె. వి. సుబ్బారెడ్డి అధ్యక్షించారు.

ఈ టోర్నమెంట్స్‌కు 14 జిల్లాలనుంచి పురుషుల టీములు, నాలుగుజిల్లాలనుంచి మహిళలజట్లు వచ్చాయి. పోటీలు చాలా ఆసక్తికరంగా వున్నాయి. హైదరాబాదు, గుంటూరు ఆటగాళ్ళ ఆటఅయితే చూచి తీరాల్సిందే! అంతబాగున్నాయి.

బాస్కెట్‌బాల్ అసోసియేషనుకు చేతినిండా డబ్బులేకపోయినా, సిమెంట్‌తో చక్కని క్రీడాస్థలం తయారుచేయించారు, ఫ్లడ్‌లైట్లువేయించి రాత్రి పదకొండు, పన్నెండు గంటలదాకా పోటీలు జరుపుతున్నారు. శ్రీ ఆనం వెంకటరెడ్డికుమారుడు బి. ఎల్. పట్టభద్రుడు శ్రీ రామ్‌నారాయణరెడ్డి ఈ సంఘానికి అధ్యక్షుడు. ఆ యువకుని సారథ్యంలో టోర్నమెంట్స్ చక్కగా జరుగుతున్నాయి.

పి. పి.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా శ్రీ కె. వి. రమణయ్య నియమింపబడ్డారు. ఉత్తర్వులింకా వచ్చినట్లు లేదుకానీ, నియామకం మాత్రం ఖాయమైంది.

రమణయ్య యువకుడు. లాయరుగా ప్రసిద్ధుడు కాకపోయినా మంచివాడు. సామర్థ్యం గూర్చి ఇప్పుడే చెప్పలేముకదా! అంత చిన్నవయస్సులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన న్యాయవాది-రేదాం దశరథరామరెడ్డి తర్వాత-మరెవరూ లేరేమో! పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవిని ఎంతో హుందాగా నిర్వహించిన అన్నారెడ్డి, పావికొమ్ము మాలకొండారెడ్డి, ఆర్. డి. ఆర్. సారంగపాణి, కొండా రామచంద్రారెడ్డివంటి పెద్దలకు రమణయ్య తగినవారసుడనిపించుకొంటాడని ఆశిద్దాం!

టౌన్‌హాలులో కరెంటు చావు

రోజంతా రెక్కలు విరిగేట్టు రిక్షాతొక్కి రాత్రిళ్ళు టౌన్‌హాలు ఆవరణంలో తలదాచుకునే నిరుపేదల్లో పదిహేను రోజుల క్రితం కొత్తగాచేరిన గోవిందు (25) అనే తిరుపతివాని 8 తేదీ విద్యుద్ఘాతానికి గురై దిక్కులేనిచావు చచ్చాడు. పాపం. మధ్యాహ్నం టౌన్‌హాలు ఆవరణంలో ఎముకలకు వెన్నెల అక్కడేకో కరెంటు తీగ తాకాడు. అంతే, క్షణంలో హరీ అన్నాడు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు పుట్టి నెల్లూరు	1100.00
ఐ. ఆర్. 20	1000.00
2508	900.00

మాసీ ఫెర్గూసన్ ట్రాక్టర్లు
టాటా డీసెల్ వెహికల్స్
ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్స్

ఒనర్లయిన మా ఖాతాదారులకు
సంతోషకరమైన వార్త!

మీ వెహికల్స్ రిపేర్లను
మా సువిశాలమైన వర్కుషాపులో
క్రొత్తగా తెప్పించబడిన మెషినరీతో
నిపుణులైన పనివారిచే
చేయించుకో ప్రార్థన.

కారు సర్వీసింగ్‌కూడా కలదు.

Perfectness & Reliability is our Speciality.

మీ రాకను అభిలషించు

యం. జి. బ్రదర్స్

ఆటోమొబైల్ ఇంజనీర్స్ మరియు డీలర్స్

దర్గామిట్ట - నెల్లూరు-3

ఫోన్స్ : 306 అండ్ 2252

TEL : AUTO SERVIS

—డీలర్లు—

మాసీ ఫెర్గుసన్ ట్రాక్టర్సు, టాటా డీసెల్ వెహికల్స్,
ఎన్‌ఫీల్డు మోటార్ సైకిల్స్, అంకో బ్యాటరీలు.



8 తేది నెల్లూరులో ప్రారంభమైన అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలలో మొదటి మ్యాచ్ ఆడుతున్న హైదరాబాదు_నల్గొండ క్రీడాకారులు

రాష్ట్రంలో అరాజకం

(మొదటిపేజీ కొరవ)

పరిరక్షణలో, దుష్టశక్తులను అదుపులో వుంచడంలో పోలీస్ తమ విధిని నిర్వహిస్తున్నదనడంలో వివాదం వుండదు తమ ప్రాణాలనుకూడా లెక్కచేయకుండా రక్షణ కల్గించే పోలీస్‌మీద ప్రజలను రెచ్చగొడితే, వారిని శత్రువులుగా పరిగణిస్తే ఇక ప్రజలకు దిక్కెవరు? అతిగా, దౌర్జన్యంగా, అవినీతికరంగా వ్యవహరించేవారి మీద వ్యక్తిగతంగా చర్యతీసుకోవచ్చు; తీసుకోవాలికూడా. నేరనిరోధంలో, నేరస్తులతో వ్యవహరించడంలో పోలీస్ దృక్పథంలో, విధానంలో మార్పుగావాలి; అందుకు ఆందోళన చేయవచ్చుకూడా. అంతేకాని పోలీస్‌ను శత్రువుగా, విరోధిగా చూడడంమాత్రం ప్రమాదకరమే అవుతుంది. అట్లనే పోలీస్‌కూడా తిరుగుబాటు దోరణికివస్తే, ప్రభుత్వ ఉత్తరువు

శ్రీలంక యాత్ర--

1980 ఫిబ్రవరి 20 వ తేదిన నెల్లూరునుండి- 15 రోజులు, టిక్కెట్టు 1-కి రూ. 950, పాసుపోర్టు, వీసా, రిజర్వుబ్యాంక్ పర్మిటు- రెండుపూటల భోజనము, లాడ్జింగ్, సైట్‌సీయింగ్ ఖర్చులతో- నేడే మీ పాసుపోర్టుకొరకు మాతో సంప్రతించండి-

ఎ. రాజసింహ

శ్రీ రాజగోపాల్ ట్రావెల్ సర్వీసు మూలపేట - నెల్లూరు-3

సంస్మరణ



సౌహార్ద్రహృదయుడు, సౌజన్యశీలి

శ్రీ శ్రీరాం జగదీశ్వర నాయుడు

ప్రథమ వర్ధంతి

13-11-79 నెల్లూరు టెక్కెమిట్టలో వారి స్వగృహమున జరుగును.

ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక అని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

-కుటుంబ సభ్యులు, మిత్రులు.

...ను ...వే వాటివల్ల అనిశ్చితిక ...స్థితి ... మో కొంత ... చుకుంటుంది తెలుస్తుంది. ఇక ప్రజా, అటు పోలీసు సహనం పరీక్షకు దిగితే దాని పరిణామాలు ఊహించుకోగలమా? కొన్ని రాజకీయ వర్గాలకు కావలసింది సరిగ్గా ఇటువంటి పరిస్థితే; వారు ఆశిస్తున్నది, ఆరాటపడుతున్నది అటువంటి అరాచక వాతావరణంకోసమే.

ఈనాడు హయగ్రీవాచారిగారిని అష్టదిగ్బంధనంచేసి రాము కావాలనుకున్నది నిర్బంధ విధానంతో సాధించుకున్నారు. ఇది హయగ్రీవాచారిగారితో పోయేదికాదు; ఈవిధంగా అయితే ఏమంత్రీ, ఏఅధికారీ పనిచేయలేరు; పరిపాలనే స్తంభించిపోతుంది. బీహారు, గుజరాత్‌లలో పావన నల్వ మీద మంత్రులమీద ఇటువంటి దమనకాండే జరిగింది. ముందేచెప్పినట్లు, కొన్ని రాజకీయ శక్తులకు ఇటువంటి పరిస్థితికూడా కావాలి.

పరిస్థితి అస్తవ్యస్తము. అరాజకం పాలైతేగాని ఈహింసాశక్తులు అధికారానికి రాలేవు ప్రజలను తమ సిద్ధాంతం ...నలో ...లేవు. అందువల్లే ఏ చిన్న కారణందొరికినా ఈ శక్తులు దూకుతున్నాయి, పరిస్థితిని విషమింపజేస్తున్నాయి వ్యక్తిగత రాజకీయ స్వార్థంతో సంకుచితులైపోయిన ప్రజాస్వామ్యపార్టీల నాయకులు, హింసాయుత శక్తులకు బద్ధవిరోధులైన నాయకులు వారి ఎత్తుగడలలో చిక్కుకొంటున్నారు, వారితో ...చిందు వేస్తున్నారు, వారి పథకాల విజయవంతమగుటకు తోడ్పడుతున్నారు. ఎన్నికల సమీపిస్తున్నకొద్దీ ఈ అరాజకశక్తులు విజృంభిస్తున్నాయి; అశాంతి ప్రబలిపోతున్నది. ప్రజల ప్రమత్తులుకాకుంటే విపత్తుతప్పదు.

★

అమృతరావు

(మొదటిపేజి కొరవ)

వల్ల ఆటూ ఒకటి విజయవాడలో ఏర్పాటు చేశారు; చావుతప్పి కన్ను లొట్టబోయినట్లు, ఒక్క హానికాకుండా పోలీస్ సహాయంతో హోటల్ గదికి చేరుకున్నారు.

ఇప్పుడు పాట్లుపడి, ఇంతగా మిడిసిపడి, ధూపం వెంపడు కూడా తనవల్ల కాదనే నిర్ణయానికి వచ్చి అఖరుకు కాళ్ళబేరం ప్రారంభించారు. తాను పొంపాటు చేశానని చెంపలేసుకున్నారు; ఆర్థిక సహాయ సంస్థకు నిధులు లేవని ఎవరో చెప్పారట, అధ్యక్షుడైన తాను నమ్మారట; అనమ్మకీయులు తనను మోసంచేశారట, తనను ముందుకు త్రోసి వాళ్ళు తప్పుకున్నారట; మంత్రి వెంకటస్వామి తనకళ్ళు తెరిచారట, తనకు జ్ఞానోదయం కల్గించారట. చివరకు హరియేదా దాసుడా అని ముఖ్యమంత్రి కాళ్ళమీద పడ్డంతపని చేశారు పాపం, అమృతరావు.

★

జనవాణి

(3వ పేజి కొరవ)

లేదు. హేతువాదులు, నాస్తికులు ఈసంగతి గ్రహించాలి.

నెల్లూరు —ఏటూరి రామానుజస్వామి

పోస్టాఫీసు అలందర

నెల్లూరు హెడ్‌పోస్టాఫీసు మరీ అలందరగా తయారైపోయింది. అక్కడి ఉద్యోగులకి పనికన్నా, క్రికెట్ కామెంటరీమీదే శ్రద్ధమిన్న! అట జరిగే వారంలో జాలా వారికి ఇంకేవీ పట్టవు ఏపడిగినా కస్సుబుస్సులాడుతారు, కసిరికొట్టారు 'ఏదావలు' అన్నబోర్డు తగిలించి వుంటుంది. ...యితే ఆ గుమాస్తా ప్రభువుకు వచ్చిన వారి అనుమానాలుతీర్చేతత్వము వుండదు పాపం అఖరికి స్టాంపులమ్మే కౌంటర్‌లో కూడా అంతే. అతగాడికి ప్రక్కగుమాస్తాలో జరాబాబీ కొట్టడానికే సరిపోతుంది. పనివిషయంలో తపస్సుచేస్తేగాని ఆ ఘనకరుణ కటాక్ష వీక్షణం మనమీదపడదు. ఒక్కొక్కసారి కార్డుతెచ్చుకోడానికికూడా అరగంటపడుతున్నది. గట్టిగా అడిగితే గదమాయిస్తారు ఇరొక్క కౌంటర్లు అన్నికౌంటర్ల సంగతి అంతే.

పోస్టాఫీసు ఇల్లా అలందరగావుండడం మంచిదికాదు. అధికార్లు అప్పుడప్పుడు క్యూలో నిలబడి స్టాంపులు తెచ్చుకుంటే తెలుస్తుంది దానిలోని కష్టం.

నెల్లూరు —రమేష్

★

మేము-మీరు

(3వ పేజీ కొరవ)

గుర్తింపు రాలూకా చేసిన దుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు.

— పసల పెంచలయ్య

ఒంగోలు

తుంగబయలు బస్సు

మాల్యాదపేట తాలూకా తుంగబయలుకు ఆర్.టి.సి. వారు వేసిన కొత్త బస్సు కొంచెంమీరే వస్తుందా (నవంబరు, 2) అని మీరు వ్రాసిన మాట నిజం. ఇప్పటివరకు మేమెన్నడూ దాని ముఖం చూడలేదు. అయితే, మా వూరు తుంగబయలు కాదు-తుంగపాడుగు


—జె. అంకయ్య

తుంగపాడుగు

★

Prestige ప్రెస్టీజ్

ప్రెషర్ కుక్కర్లు



ఆకర్షణీయమైన 6 టంబ్లర్‌సెట్ ఉచితంగా ఇవ్వబడును

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి - నెల్లూరు

ఫోన్ 1212

ప్రెస్టీజ్

ప్రెషర్ కుక్కర్లు

మరియు

అన్నిరకముల

ఉషా ఫ్యానులు

క్యాలికులేటర్లు

సుమిత్ గ్రైండర్లు

స్టీలు బీరువాలు

మరియు

అన్నిరకముల

ఫర్నీచరు అమ్మబడును.

శ్రీదేవి ఏజన్సీస్

5, రాయాజీవీధి

నెల్లూరు

ప్రకటన

నెల్లూరు రామమూర్తినగరులో 16 448.12.10 ఇంటిని వెంగాడి ఇరో దమ్మగారి నుండి కొనుగోలు చేయుటకు ఆసలు దస్తావేజులు లేనందున దీనికి సంబంధించి ఎవరికయినా ఏలాటి అక్షేపణ ఉన్న ఎడల వారు అసలు దస్తావేజులు ... పరిశీలించిన సా..పరముతోటి యీ ప్రకటన అచ్చు.. వెంగమ్మగారికి గాని 15 రోజులలోగా తెలియచేయవలసినది. — టి. వెంకటేశ్వరరావు,

సిండికేటు జిల్లా అభివృద్ధి బ్యాంకు, నెల్లూరు.

జనరల్ నోటీసు

నా క్లయింటు అయిన నెల్లూరు ట్రంకు రోడ్డులోని వెరైటీ మా మార్బుప్రొప్రైటరు మహావీర్ మనీకర్బిన్ ఇచ్చిన సంతాయిసీ మేరకు యీపత్రికాముఖంగా తెలియపరచేమనగా:

నా క్లయింటు నెల్లూరు ట్రంకురోడ్డులో వార్డు నెం. 14 డోరు నెం. 441 గల షాపు కట్టడమును, పైభాగమునుగల రూమును కలిపి శ్రీ ఎస్. రవీంద్రనాథ్ సింగువద్ద నుండి తేది 15-11-1979 విక్రయ అగ్రిమెంటు ద్వారా కొనుగోలు చేసియున్నారు. సదరు విక్రయ అగ్రిమెంటుకు దరిమిలా రవీంద్రనాథ్ సింగు దుర్బుద్ధితో సదరు కట్టడమును వేరొకరికి అక్రమముగా విక్రయించవలెనని ప్రయత్నించుచున్నట్లు రూఢిగా తెలియుచున్నది. అట్లు రవీంద్రనాథ్ సింగు సదరు కట్టడమును గూర్చి జరిపే యే చర్యా నా క్లయింటును బద్ధగించజాలవని యిందుమూలకముగా తెలపడమైనది

యం. కృష్ణప్రసాద్, అడ్వకేటు

In the Court of the Prl. Sub Judge of Anantapur.

E. P. 33 79 O. S. 137/76

A. Govinda Reddy —D Hr. Plaintiff.

Y. Venkataramaiah —J. Dr. Defendant.

పై నెంబరు దావాలో పై కోర్టులో వాది ప్రతివాది పైన దావా దాఖలుచేసి డిక్రీని పొంది, సదరీ డిక్రీని అమలు జరుపుట ప్రతివాది హక్కు స్వాధీనానుభవములో వుండు స్థిరాస్తిని యాలంనకు 28-11-79 తేదీన యాలం జరుపబడును. యాలంలో సవాలు చేయదలచినవారు 28-11-79 తేదీన 11 గంటలకు యాలంలో పాడవచ్చును. యాలం ఆస్తి వివరములు పై కోర్టువద్ద దొరుకును.

ప్రతివాది హక్కు స్వాధీనానుభవములో వున్న షెడ్యూలు దాఖలా ఆస్తి

Regd and Sub Regd. Dt. Anatapur and with in the Anantapur Municipality Limits.

S. No. 1 Ward No. old: 10, New: 17, Recent: 20, Block No. 5, 109, T. S. No. 483, Dr. No. New 25, Asst. No 6227.

Boundaries:- East: Road (Prabhakara Street). West: House of Kalyana durg Savithramma, South: House of N Gopal, North: Another House of the Defendant (JJr) East, West:- 41½ ft. or 12 64 Meters, North, South: 12 1 4 ft. or 3-72 Meters Main Door Towards East.

షరా- Including flour Mill, Rice Hullerof 10 H. P. Crompton Motor and other electric fittings in side the House.

యం. శ్రీరామరెడ్డి, వాది వకీలు.

శివారెడ్డి పద్యాలు

కాంగిరేసు పెద్దలు

తన్నుకోండిమీరు తిట్టుకోండి బాగ కొట్టుకోండి
జుట్టుపట్టుకోండి పోట్లకొరకు
చెయ్యగలవకండి స్నేహమ్ము తెయకండి
చైన, రష్య, ఎర్రసైన్యములలో।

నూకలాతెకొల్ల గొప్పుకుంటారొప్పు
దెబ్బదియ్య పిడప దబ్బరాలై
ఆలోచించుకోండి ఆదుర్దపడకండి
వృద్ధకాంగిరేసు పెద్దలార।

కమ్యునిస్టుపార్టి కాంగ్రేసుకాగర్భ
శత్రువంతె, కాదు మిత్రుడెప్డు,
దానితోటిపొత్తు, రాజావ మందు ది
వ్వాసై మీకుకాస్త నట్టులాట।

కమ్యూనిస్టుపార్టి కక్కుర్తి పడవచ్చు
మార్పుకోనిరంగు మంతనాలు
జరపవచ్చు, నెత్తిగారిగేరి కాయమ్ము
ఎక్కినారుపైకి దిక్కినాక.

తార కేశ్వరి

అనతిచ్చితివు అమర్య దిద్దే
రంచు యుందిరమ్మ, అరుణాదశము
చెలిమి గోరినావు చేసేది శివపూజ
తున్న ముతకసామ్యమమ్మ సిన్హ!

ఇందిరాకు ఇంత యాత్రపతాస్వామ్యమ్ము
పనికిరాదు, ప్రజల పాటపేరు,
పదవుకొరకు ఎంతొ ప్రాపేయపడుతారు
గుంజులాడుతారు గొప్పకొరకు.

విద్యార్థుల సమ్మె

స్టూడెన్సు రాజకీయపు
పాడు రోగమిలోకీగిరి పాదమిడిరి, యా
నాడిది ఫాషను సత్యతే
పాడైపొయ్యింది చదువు
ప్రకృతిలోమార్పు!

కాలు మోస్తెచాలు కాలేజిముంగిట్లో,
అడుగుపెడితెచాలు హైస్కూల్లో
వింతపాలిటిక్సు విద్యార్థిలోకంలో
పట్టుకొన్ని లేదు పట్టుదిగుడు।

గమ్ముగుండి చేసె ఘనకార్యమేముంది?
పూనకుంటె రాదు పేరుమీకు,
చదువుకోనిమీరు సాధించెదేముంది
సమ్మెచేస్తె దాన్లొ సారముంది?

కాలేజి పిల్లలంటే
నాలుక తెగ్గోసుకుంట నాతుస్లారా!
ప్రేలా నేదేకో నా
తోలికి రాకండి పాతచుట్టాన్నండి।

మన రెవిన్యూమంత్రి

మన రెవిన్యూమంత్రి మర్యాదకోసంగ
పత్రికాధిపతుల బట్టకొచ్చి
తిన్నరిచ్చెనంట, అన్నదానముమిన్న
అంతెకంటెగొప్ప అమితపున్నెం!

గౌరవిస్తె పత్రికొరి సాహ్వానించి
సొమ్ముపమ్ము దాన సుఖమురేదు,
కలదు యిహపరమ్ము కవుల సన్మానిస్తె
మాగిపేస్తె పేరు మంత్రిగారు.

ఎందుకంటె తాము ఎండల్లొ వానల్లొ
తిరుగుతారు రెస్టుతీసుకోరు,
దెబ్బదింపెజారి, దేశమ్ము సిమ్మద్ద
రీసర, ఆదరిసదు రెడ్డిగారు!

పెంపుడుకుక్క

పెంపుడుకుక్కను సీచులు
చంపేశారెవరో, వరమసాధువు, అయ్యో
గుంపెడు బిడ్డలు, నిప్పుల
కుంపటిలాగైందిరంటె కుములుతువుంది!

త్రోవలొ సమజాస్తె తోకలాడించేది
ఆకలైతెవచ్చి అగుపడేది
నమ్మదగినదంటు నాకలోకముదోమె
కాలసర్పమునకు కబళమాయె. ★

మార్పు


ది నెల్లూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి

లిమిటెడ్ నెం. 2319

తే 15-11-79 దీ (బేస్తవారము) నుండి శంకరాగ్రహారంలో డోరు నెం 710 (1 అండ్ 2) ఇంటికి మార్చబడినది. తే 15-11-79 దీ నుంచి బ్యాంకు లావాదేవీలు అక్కడనే జరుగును. కావున సభ్యులు, డిపాజిటర్లు ఖాతాదార్లు ఈ మార్పు గమనించ ప్రార్థన.

గమనిక : శ్రీనివాస మహల్‌నకు వెనుకవైపు

ఇట్లు,
అరిగెల సుబ్బరామయ్య
ప్రెసిడెంటు



మాటకచేరి

(2వ పేజీ కొరవ)

టుంది. అందువల్లనే మొత్తం మేధావి వర్గం తరచు నవ్వులపాలు అవుతుంటుంది; నమ్మకం గౌరవం కోల్పోతుంటుంది,

దేశంలో వామపక్ష ఉద్యమం చీలికలు పేలికలైపోయిన తర్వాత, వామపక్ష భావుకులలో విపరీతమైన నైరాశ్యం, నిరాసక్తత ఏర్పడ్డాయి. 'ఈనాడు' సంపాదకీయంలో అన్నట్లు, ఈవామపక్ష మేధావి వర్గం ప్రతిదానికి స్పందించి, వ్యాఖ్యానించి విమర్శించి, కడపటికి నైరాశ్యంలోకి జారుకోవడం జరుగుతూంది గనుకనే. ఈ దేశంలో రాజకీయ సామాజిక సాంస్కృతిక రంగాలు దిక్సూచి కోల్పోయిన నావల వలె తయారయ్యాయి. ఈ దేశం ఎటు పోతుంది? ఈ సమాజం ఏమికానుంది? ఎక్కడికి ప్రయాణం?- అనే ప్రశ్నలు వామపక్ష అభ్యుదయ మేధావి వర్గాలను కదిలిస్తున్నా, ఆ కదలిక తాత్కాలికమే పోతూంది. వాడుతమచుట్టూవున్న సమాజంలో అన్ని విలువలూ అతివేగంగా పడిపోవడం కళ్లారా చూస్తున్నారు; సమాజం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యల మౌలిక స్వరూపస్వభావాల వర్థంచేసుకుంటున్నారు. ఆ తే. ఆటు తర్వాత 'ఈనాడు' అన్నట్లు 'అనాసక్త యోగసమాధి' లోకి జారుకుంటున్నారు; 'పాసిమిస్టివిజమ్'ను అలవర్చుకుంటున్నారు.

ఇన్నేళ్ళుగా అభ్యుదయభావుకుల్లో ఏర్పడిన ఈ నిర్లిప్తత ఇక కొనసాగడానికి వీల్లేని పరిస్థితులిప్పుడు దేశంలోవున్నాయి. ముఖ్యంగా వామపక్ష ప్రజాతంత్ర భావుకులు కేవలం పుస్తకాల పురుగులుగానో, ఆలోచనాలోచనధారులుగానో వుండిపోవడానికి ఇకవీలులేదు. వారు తమ సామాజికబాధ్యత నెరవేర్చుకోవలసిన తరుణం, అభ్యుదయ భావోత్తేజంతో సమాజాన్ని చైతన్యవంతం చేయవలసిన సమయం అనేన్నాళ్ళురని భావుకులం అభిప్రాయం. రెండుమూడేళ్ళుగా దేశరాజకీయాలలో-వాటి ననుసరించి సామాజిక వ్యవస్థలో ఏర్పడిన అస్తవ్యస్త పరిస్థితులు, అవకాశవాదం సిగ్గూఎగ్గూలేకుండా గుడ్డ విప్పిసి నగ్నంగా నడిబజార్లో నర్తిస్తున్న దారుణదృశ్యం, అధికారపీఠంకోసం 'నవ్విపోదురుగాకనాకేటిసిగ్గ'ను కొనికాకులు గద్దలమూరిరి తన్నుకులాడుకొంటున్న మన నాయకమ్మన్యులు, వారి జీవలక్షణమైన హిపొక్రసీ- ఇవన్నీ చూసిన మేధావి- అభ్యుదయవాదుడైన మేధావి- స్పందించకుండా వుండలేడు.

చైతన్యపూరితమైన ఆస్పందనే దేశానికిప్పుడు అవసరం- మునుపటికన్నా ఎక్కువగా అవసరం- రెండుమూడేళ్ళ క్రితం అమెరికాలో పగ్వాష్ కాన్ఫరెన్సుకో హాజరైన్న వైజ్ఞానిక శాస్త్రవేత్తలు, సమావేశానంతరం వైట్ హౌస్‌కు ఊరేగింపుగావెళ్ళి, 'జెనిటిక్ ఇంజనీరింగ్'కు నిరసనగా ఒక ప్రదర్శన జరిపారు. అందులో పాల్గొన్న శాస్త్రజ్ఞుల సంఖ్య పది పదిహేనును మించిలేదట. కానీ ఆనాటి అమెరికా పత్రికలకది పతాకశీర్షిక అయింది. సమాజంమీద మేధావుల స్పందన ప్రభావం అది.

అంతటి ప్రగాఢమైన ప్రభావం కలిగించి వుండకపోవచ్చుకాని, మొన్న 6 తేదీన నెల్లూరులో పోలీసు అత్యాచారాలను ఖండిస్తూ 'అభ్యుదయ వేదిక'- ఫోరం ఫర్ ప్రోగ్రెస్- తరఫున పది పన్నెండు మంది వామపక్ష భావుకులు జరిపిన మౌన ప్రదర్శనకూడా ఆ కోవకు చెందిందే- అంతకు రెండురోజులక్రితమే ఈ వేదిక ఏర్పడింది, సామాజిక రాజకీయ సాంస్కృతిక రంగాలలో దేశం ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రీయదృష్టితో అధ్యయనంచేసి, అర్థంచేసుకుని, పరిష్కారమార్గాన్వేషించి సూచించి; తమ పరిధిలో కార్యాచరణకు దిగడం ఈవేదిక లక్ష్యంగా వారు పేర్కొన్నారు- అందుకు సభలు, సదస్సులు, గోష్ఠులు జరపడంతోపాటు, వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్వహించడం, ప్రోత్సహించడంకూడా తమ కార్యక్రమాలుగా చెప్పుకున్నారు.

అన్ని వామపక్ష పార్టీలకు చెందినవారు, ఏ పార్టీకి చెందనివారు- మొత్తం దాదాపు వంద మంది దాకా నున్న ఈ వేదికను గూర్చి అప్పుడే ఒక తీర్పు యివ్వడం తగదుగాని, పార్టీలకు పార్టీ అభిమాన దురభిమానాలకు అతీతంగా ఇటువంటి వేదిక ఒకటి ఈనాటి పరిస్థితుల్లో ఎంత అవసరమో మరొకసారి వివరించనక్కర్లేదు. మరి ఈ 'అభ్యుదయ వేదిక' ఆ అవసరాన్ని ఎంతవరకు తీరుస్తుందో, అభ్యుదయ బుద్ధిజీవులనిది ఎంతమాత్రం ఉత్తేజితులనుచేసి, వారిలో కార్యోన్ముఖ గాహనను కల్గిస్తుందో, మేధావులను ఎంత మాత్రం అనాసక్తయోగ సమాధినుంచి తట్టి మేల్కొల్పుతుందో వేచిచూద్దాం. ★

ఈవారం విశేషాలు

(2వ పేజీ కొరవ)

గురు పోలీసులను అరెస్టు చేశారు. దాని మీదే ఈ ప్రతిఘటన. న్యాయమైన ప్రతిఘటనే అది.

చిత్తూరులో బంగారం

చిత్తూరుజిల్లా మల్లప్పకొండప్రాంతంలో బంగారం గనులున్నాయట. రెండువందల మీటర్ల లోతునుంచి బంగారం దొరుకుతుందట. ఆంధ్రప్రదేశ్‌లోనే, చిగారుగుంట- వందిమఱగు ప్రాంతంలోకూడా బంగారు గనులున్నాయని భారత భూగర్భ పరిశోధనా సంస్థ కనుగొనింది.

నక్లేదాకు నష్టి?

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి వి. కె. సక్లేచాను పదవినుండి దించాలని జనతా పార్టీ అసమ్మతీయులు కంకణం కట్టుకొని వున్నారు. ఇప్పటికే ఇద్దరు మంత్రులు రాజీనామా చేశారట. ఇంకొక విశేషమేమిటంటే, సక్లేచాకు ఎదురు పెద్దన్న అసమ్మతీయులలో అసనంతృప్తి యులే ఎక్కువగావుండడం. సక్లేచా ఆవిటికి అంటవేసిన చేయి!

బహుగుణ బాగోతం

బహుగుణ బాగోతం క్లైమాక్సులో పడిపోయింది. దేవరాజ్ అర్స్ బలీనం బహుగుణకుప్రాసినలేఖలు అయనవమనస్సు నొప్పించిందట. ఈ పారుతో ఆతను కాంగ్రెస్(ఐ)లో చేరిపోవడం తథ్యంఅని పరిశీలకుల నిశ్చితాభిప్రాయం. ★

పంచాంగం

వర్షఫణి

నవంబరు 10 తేది మొదలు 18 తేది వరకు వర్షఫణిలోక్యా చివరవర్ష సమాప్తం.

విశాఖకార్తె

నవంబరు 6 తేది తె 5-35 మొదలు 20 తేది వ 10-30 వరకు విశాఖకార్తె యుండును.

ముహూర్తములు

నవంబరు 10, 14, 15 తేదీలు ముహూర్తములు.

నవంబరు తిథులు

10 శని షష్ఠి ఉ. 8-15 గం. వ.
11 ఆది సప్తమి ఉ. 9-32 గం వ.
12 సోమ అష్టమి మ. 11-12 గం. వ.
13 మంగళ నవమి మ. 1-08 గం. వ.
14 బుధ దశమి మ. 3-19 గం వ.
15 గురు ఏకాదశి సా 5-27 గం వ.
16 శుక్ర ద్వాదశి రా. 7.24 గం వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి. ★

కావలి డి॥ ము॥ కోర్టులో
ఐ. ఎ 930/79 ఓ. ఎస్. 154/79
గంగినేని కొండపనాయుడు -పిటీషనరు
Vs
శింగం చెన్నయ్య -రెస్పాండెంటు
శింగం చెన్నయ్య, సాకిన్- షప్పుకాయల మఠ, పత్తికొండ తాలూకా, కర్నూలుజిల్లా అనువారికి-

పిటీషనరు పెట్టిన రెస్టోరు పిటిషన్ పై నీకు నోటీసునిమిత్తం 20-11-79 తేదీకి వాయిదా వేయబడినది. ఆరోజు పగలు 11 గంటలకు పై కోర్టులో హాజరయి నీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనియెడల నీ పరోక్షమందు ఏకపక్షంగా తీర్మానించబడును.

—వి. రామకృష్ణరాజు,
పిటీషనరు తరపు అడ్వకేటు

—ప్రకటన—
నెల్లూరు అఫిషియల్ రిసీవరు కోర్టులో
కావలి ఐ. పి. నెం 2/78
కంచర్ల వెంకటేశ్వర్లు, తండ్రి సుబ్బయ్య కావలి.

పై ఐ. పి. లో ఋణసాల్వెంటువల్ల రావలసిన బాకీలకుగాను ఆయా క్రెడిటర్లు ఈ ఆఫీసులో దాఖలుచేసియున్న బాకీ ఋజువుపత్రములను ఎవరైన ఆక్షేపించదలచిన ఆట్టి ఆక్షేపణలను ఈ ఆఫీసులో తే 30-11-79 దీ లోగా దాఖలుచేసుకొనవలయును.

—డి. చలపతిరావు,
అఫిషియల్‌రిసీవరు, నెల్లూరు

ఎన్. టి. ఆర్. ఇక పౌరాణిక చిత్రాలు నిర్మించబోడట!

ఒకప్పుడు ఎన్. టి. రామారావుగారు సైన్స్ వేస్తే విమర్శించేవాళ్ళు. కానీ ఇప్పుడు ఆ రామారావుగారి సైన్సు కోసమే చిత్రాలను పదేపదే చూస్తున్నారు జనం. ఇటీవల "వేటగాడు" శతదినోత్సవ సభలో అక్కినేని అన్నట్టు, రామారావు కొన్ని కొత్త పట్లు పడుతున్నారు; ఆ పట్లతో ద్యూయెట్లు పాడుతున్నారు. వాట్ని జనం మెచ్చుతున్నారు

ఇది రాకెట్ యుగం. ప్రజల అభిరుచలో రోజురోజుకి మార్పులొస్తున్నాయి. కొత్తదనంకోసం ఆరాటపడుతున్నాయి వారిహృదయాలు. "మారుతున్న వారి అభిరుచుల కనుగుణంగా మనం కూడా మారక తప్పదు. వారిని ఆకట్టుకోడానికి కొత్త పద్ధతుల అనుసరించక తప్పదు" అనుకున్నారుగనుకనే నవరసాన్ని, యువయువతరాన్ని పుత్తేజపరచేరీతిలో నటించడం మొదలెట్టాడు నందమూరి.

ఎన్. టి. రామారావు నటించినచిత్రం విడుదలౌతుందే, దానికి పోటీగా ఎవ్వరూ, ఏచిత్రాన్ని విడుదలచేయడంలేదు అందుకు కారణం లేకపోలేదు. రామారావు చిత్రం ఎంతబాగలేకపోయినా, మొదటి నాల్గు వారాల్లో ఆ చిత్రానికొచ్చే కలెక్షన్లు మరొక చిత్రానికి రావన్నది యధార్థం. ఈవిషయం తెలుసుకనుకనే అతని చిత్రంపై ఎవ్వరూ పోటీకిపూరు పొరపాటునచేసినా రాబడి కొంత దెబ్బతినడం ఖాయంఅని లోగడ ఎన్నోసార్లు రుజువైంది.

ఇకముందు రామారావు పౌరాణిక చిత్రాలు తీయడట. ప్రేక్షకుల మనోభీష్టం మేరం, వినోదంపై పరుగెడుతున్నపుడు, పురాణ చిత్రాలనే నిర్మించాలనుకోవడం కూడా పొరపాటే అంటాడాయన. గుళ్ళో దేవుణ్ణి ఎట్లాచూగూస్తున్నాము; మళ్ళ తెర మీదెందుకు అని ప్రశ్న వ్యాఖ్యానించడం

మా మద్రాసు
సినీ విలేఖరి
విజయమ్

మొదలుపెట్టినతర్వాత, ఇంకా పురాణ చిత్రాలను నిర్మించడం ధావ్యమంటారా? అనరిగారు రామారావుగారు.

ఏ వ్యాపారం చేసినా పైసాకోసమే. కాలానుగుణంగా తన అభిరుచులను మార్చుకొంటూ, అభిమానుల అభిరుచి కొరకు నిర్ణయాలు తీసుకొంటున్నారు రామారావు.

'సినిమాతో సంబంధంలేని వ్యక్తుల, రాజకీయవాదుల కమిటీలో వున్నంతవరకు ఆంధ్రదేశంలో చలనచిత్ర పరిశ్రమను గూర్చి పగటికలలుకనడం వృధాప్రయాసే అవుతుంది" అంటారు ఎన్. టి ఆర్. ప్రయివేటు వ్యక్తులకు ప్రోత్సాహం యిచ్చేముందు, ప్రభుత్వమే ఒక స్టూడియో నిర్మించి, కాల్‌షీటుకింత అని పెట్టి, అందర్నీ అదేరేటు అనుసరించమని ఆదేశిస్తే ఎవరు కాదంటారు? సబ్సిడీ పేరుతో నిర్మాతలను ప్రోత్సహిస్తున్నాముగదా-అని ప్రభుత్వం అనుకుంటే అది పొరపాటే అవుతుంది. సబ్సిడీకి బదులుగా నిర్మాతకు కావలసిన కనీస వసతులను (తక్కువ కాల్‌షీటు రేటుకి స్టూడియో) చేకూర్చగలిగితే పిలవకుండానేవరిగిస్తారు ఆంధ్రదేశం నిర్మాతలు ఆరోజు ఎప్పుడొస్తుందోమరి!

తమసంస్థ నిర్మించే మూడు సాంఘిక చిత్రాలకు ముగ్గురు దర్శకులను ఎన్నుకున్నట్టు చెప్పారు రామారావు జనవరిలో కె. రాఘవేంద్రరావుతో ఒకచిత్రం, ఆ తర్వాత కె. బాపయ్యతో మరొకటి. ఆటు తర్వాత తాతినేని రామారావుతో ఇంకొకటి నిర్మించడానికి నిర్ణయించామని; మొదటి రెండుచిత్రాల్లో తన సరసన శ్రీదేవి నటిస్తుందని; మూడోచిత్రంలో కొత్తమ్మాయిని పరిచయం చేయాలనే వుద్దేశ్యం వుందని ఆయన తెలియచేశారు.

రాఘవేంద్రరావుతో కృష్ణ త్రివిక్రమరావు చిత్రం

'మొనగాడు' 'బంగారుచెల్లెలు' చిత్రాలను అందించిన విజయలక్ష్మీ ఆర్టు ప్రొ యజమాని టి. త్రివిక్రమరావు ఈసారి తమచిత్రానికి హీరో కృష్ణను నాయకుడిగా శ్రీదేవిని నాయికగా, కె. రాఘవేంద్రరావును దర్శకుడిగా ఎంపికచేశారు డిసెంబరు 17 నుండి షూటింగ్ ప్రారంభమౌతుందని త్రివిక్రమరావు చెప్పారు

నేను

—జయంపు కృష్ణ

కవిని నేను
రవిని నేను
కావి భరత ఛవినేను_

కృషిని నేను
ఋషిని నేను
శ్వేచ్ఛా శేముషినేను_

గోగు నేను
వాగు నేను
జనకోట్ల నాగునేను_

మిన్ను నేను
మన్ను నేను
గురిపెట్టిన గన్నునేను_

మిత్తి నేను
కత్తి నేను
వెలిగిచ్చే వత్తినేను_

మువ్వ నేను
రవ్వ నేను
పరుగులెత్తే గువ్వనేను_

మాల నేను
హేల నేను
ప్రజ్వరించే జ్వాలనేను_

పేరి నేను
వారి నేను
రైతుచేల పైరినేను.

పశిని నేను
కసిని నేను
భవితవ్యపు ఉషినేను_

పసిని నేను
గనిని నేను
పేదవారి ధనినేను_

ఉరిని నేను
పురిని నేను
కులవ్యవస్థ వెలినేను_

విష్ణు నేను
తృష్ణ నేను
మీ జయంపు కృష్ణనేను_

అక్కినేనితో 'ఓ మై డార్లింగ్'

యువదర్శకుడు భీమేశ్వరరావు అక్కినేని నాగేశ్వరరావు కథానాయకుడిగా 'ఓ మై డార్లింగ్' అనే వినోద శృంగారభరిత చిత్రాన్ని తయారుచేస్తున్నారు. కోన అప్పారావు నిర్మిస్తున్న ఈ చిత్రంలోని పాటలన్నీ నవంబరులో రికార్డుచేస్తారు. ఆత్రేయ, మహాదేవన్ మాటలను, స్వరాలను అందిస్తారు.

దశతిరిగింది

అట్లాసుబ్బారావు దర్శకత్వంలో నిర్మించిన అనంతలక్ష్మి ఇంటర్ నేషనల్ వారి 'దశతిరిగింది' వర్ణచిత్రం నవంబరులో అన్నపూర్ణాద్వారా విడుదలౌతుంది. ప్రేమకు అమ్మేలు అంతస్తులు అడ్డురావు. అదృష్టం, దురదృష్టం అనేవి వాళ్ళవాళ్ళ రాతిల్నిబట్టి వుంటుంది అనేదట ఈచిత్రం ఇతివృత్తం. ఇందులో మురళీమోహన్, దీప ఒకజంట. చంద్రమోహన్, జ్యోతి మరొక జంట.

బడాయిబసవయ్య

నూతన్‌ప్రసాద్ ప్రధానపాత్ర పాత్ర చిత్ర కథను వ్యంగ్యాత్మకంగా ఆచిత్రం

—కొరవ 11వ పేజీలో

సంసారపక్షంగా, సంస్కారవంతంగా సాఫీగా నడచిన సాదాకథ

గుప్పెడు మనసు

గుండె గుప్పెడు. మనస్సు కూడా గుప్పెడేనా? అయితే మనస్సుకు పరిమాణ, ఆకారాదులు లేవని వేదాంతులు _ప్రేమికులకూడా _చేసే వాదనల మాటేమిటి? పోనీ, మనస్సు గంపంత అనుకొందాం మాటసామెతకి. అయితే, గుప్పెడు గుండె నమ్మకస్తే, ఎన్ని గంపలంత మనస్సయితే మాత్రం ఎక్కడ మిగుల్తాంది? అందుకని మనస్సుకూగా, గుండెమాదిరే గుప్పెడు! కాదంటే ఎం. ఎస్. రెడ్డి ఒప్పుకోడు.

ప్రసాద్

చాలా కాలానికి ఎం. ఎస్. రెడ్డి జనం చూసే సినిమా ఒకటి తీశాడు. తన సొంత సిద్ధాంతాల_ ఆచారాలందాం- మార్కెట్ మసాలాల సమపాళ్లలో రంగరించి వండిన చవులూరే వంటకం_ గుప్పెడు మనస్సు!

సినీ మాయాలోకపుటాకాశంలో ఒకనాటి ధ్రువతార, నేటి మాజీతార రజని మధుర్ల కూతురు-బేబీ. కుమారి బేబికి మరొక ముద్దు పేరు కొంచెకోలంగి, కాదంటే పిల్లకోతి. ఈపిల్లకోతికి, ప్రక్కింటి యువదంపతులు విద్య.....లతో దోస్తీ, హఠాత్తుగా అమ్మ చనిపోవడం వల్ల ప్రక్కింటి దంపతులే బేబికి అండ [illegible] విద్య దర్శకుడు [illegible] కూతురు లాగ పెంచుకున్న బేబి, విద్య భర్త ఒకటవుతారు. అది విద్య కంట పడనేపడుతుంది. ఆ క్షణంలో విద్య ఆదర్శ రచయిత్రి అన్పించుకోవాలా? సగటు భార్యలాగా ప్రవర్తించాలా? ఈ రెండింటికి సంఘర్షణ వస్తుంది. ఇంట్లో ఎవరికి వారు_ మౌనంగా కుమిలిపోవడం తప్ప దాకును ఎటూ లాగరు. అందరి గుండెల్లో అగ్ని పర్వతాలు పెగలు పొగలు కక్కుతుంటాయి. కాని ముఖాలలోమాత్రం తుఫాను ముందరి ప్రశాంతత!

కడుపులో మంట కుతకుత ఉడుకుతుండే ఎంతకాలమని నిగ్రహం? ముందుగా విద్యే బయటపడిపోతుంది. అమెలోని సగటు స్త్రీ హృదయం, రచయిత్రి ఆదర్శాలను ప్రక్కకునెట్టి తుఫానులా విరుచుక పడుతుంది. గుండె అగ్నిపర్వతం బ్రద్దలై కన్నీటి లావా ఉప్పొంగుతుంది.

ఎన్నితిట్లుతిట్టినా, ఎంత రాద్ధాంతంచేసినా ఫలితం ఏముంది? జరిగింది పీడకల అని సరిపెట్టుకొని మరచిపోవడంతప్ప! అయితే బేబిని ఏంచేయాలి? అదొక సమస్య

విద్యతమ్ముడు మోళి బేబిని ప్రేమిస్తాడు. కానీ, అంతాతెలిసి అతడికి కట్టబెట్టడానికి విద్య అంగీకరించదు. మోళి బ్రహ్మచారి అయిపోతాడు. ఎక్కడా ఎవరిమధ్యా రాజీ అన్న ప్రసక్తే లేదు.

—కొరవ 11వ పేజీలో

అన్నపూర్ణా ఇన్సెక్టిసైడ్స్ ఇండస్ట్రీస్ వారి

లయన్ బ్రాండ్

ANNAPOORNA INSECTICIDES INDUSTRIES NELLORE-4

బి. హెచ్. సి. 10%

వాడి పైర్లకు వచ్చు తెగుళ్ళు, పైర్లను నాశనంచేసే క్రిములనుండి మీ పైర్లను కాపాడుకోండి; అధిక దిగుబడులను పొందండి.

—అన్ని ఎరువుల అంగళ్ళలోను దొరకును—

అన్నపూర్ణా ఇన్సెక్టిసైడ్స్ ఇండస్ట్రీస్

ఇండస్ట్రియల్ ఎస్టేట్ : నెల్లూరు-524004

PHONE : 1539

ఇంతకూ ఎన్నికలు?

(3 వ పేజీ కొరవ)

నికి హితమైన కార్యరంగం ద్వారా మనం చరితార్థులం కావలెను.

* * *

ఈ సందర్భంలో దాంగే ప్రసక్తి వచ్చింది గనక మన మండలీయుడు, సింహపురికి దరిదాపుల్లో జన్మించి, మహాగాంధేయుడై చివరకు మార్క్సిమతం స్వీకరించిన మహనీయుని సంగతి మనమంత వస్తున్నది. మొదటినుంచీ వీరి ప్రాశస్త్యములు వేరు. చివరకు ఇద్దరు రెండు వేర్వేరు పార్టీలకు నాయకులైనారు. ఆయనే పుచ్చలపల్లి సుందరయ్య: అమిత వివాదగ్రస్తుడు. 'అబ్బా! ఈయనతో నెగ్గలేమురా, బాబూ' అనిపిస్తాడు: ఇది అందరికీ తెలుసు. దానికేమీలేదు ఆయని చెప్పేది నీకు గిట్టక పోవచ్చు, ముప్పాతిక మువ్వీసం గిట్టనే గిట్టదనుకోండి. ఆయనచర్యలు అవసరే పడిరావు ఇటువంటి మనిషిని మహనీయుడని ఎందుకు పేర్కొన్నానని అంటారా, అందుకొక ఎంతబలమైన మహాగొప్ప కారణం వున్నది.

ఆయన పార్టీలోగనీ, ఇతర కమ్యూనిస్టుపార్టీలలోకానీ, గాంధేయ సందేశాలందుకొన్న కాంగ్రెస్ పార్టీలలోగనీ, సోషలిస్టు పార్టీలలోగనీ ఆయనవలె నిరాడంబరంగా జీవించేవారు ఎవరో కొందరు పొరపాటున వుంటున్నారు.

ఇకమీద, మనం దేశంలో కొత్తఅధ్యాయాన్ని సృష్టించవలెనంటే, ప్రజాసేవకులు - ప్రజలలో వడకుదిగినవారు అందరూ నిరాడంబరమైన జీవనాన్ని గడపడం నేర్చుకోవలెను

కొన ఊపిరివుండేవరకూ గోరా ఆడంబరాలువద్దని గగ్గోలుచేసి కన్నుమూశాడు గదా! మనలో ఎవరికైనా బుద్ధివచ్చిందా? ప్రజా ప్రతినిధులు, ప్రజాసేవకులు - ప్రజల యజమానులు - ప్రతినిధులనొకర్లు అని బ్రహ్మాండమైన పరివారం దేశమంతటా గావించి కడకు నెహ్రూ వద్దకు స్వయంగా ఈ సందేశాన్ని తీసుకువెళ్ళి అందిస్తే, తన భవనంలో ఒక గదిలో ఒకమూలవుండిన చినిగిన సోఫాపై తాను కూర్చొని గోరాను మంచి ఆసనంపై కూర్చుండబెట్టి ఆయన ఉద్యమంపట్ల అనరాభిమానాలను కుమ్మరించి, నెమ్మదిగా పంపించివేశారనేది ప్రతీతి.

ఆ ప్రధాని గనక పూనుకొని వుంటే మిగిలిన ఆప్రధానులు, తందానతానలు వెంటనే వేషభాషలు మార్చి నిరాడంబర సూత్రగేసరులయ్యేవారు. ఆడంబర వీరశిఖామణులయ్యేకంటే అది నష్టం కాదూ?

• • •

అందువలన ఈ దేశాన్ని, దాని దానితవ్యాన్నీ, నిరి విలాసాల్నీ మనమే వశపరచుకోవలసిన సమయం వచ్చింది. మన ఉద్ధారకులు ఎంత ఉత్తములైనా, దేశాన్ని ఒక దారికి తేవడానికి అసమర్థులని రుజువుచేసుకున్నారు. వారికి విశ్రాంతినివ్వడం మన ధర్మం, మనకు ప్రయోజనకరం.

ఇక మనకు గాంధి చరణ కమలములే శరణ్యం. గాంధీజీ నైతిక విలువలతో రాజకీయాలను నడిపినాడు. అమెరికులకూ అదే ఆదేశకరమైనది. ఆయన జీవన సరణికి: నీతి-నిజాయితీలకు. బంకూగొంకూ లేని ప్రజాసేవకు స్థానం వున్నంతవరకు మన కథ పవిత్రమంగా నడిచింది. ఎన్ని శక్తులు అడ్డు వచ్చినా, విధ్వంసకాండ జరిపినా, ఏమీ కాలేదు. స్వరాజ్య రథం సాగిపోయింది.

స్వార్థం, ఆడంబరాలు ఎక్కువై చెట్టుపేరు చెప్పుకుని కాయలమ్ముకునే పని ఆరంభం కాగానే 'దామిట్ కథ అడ్డం తిరిగింది!' గిరీశానికి పశ్చాత్తాపం కలిగింది. మన నాయకులకు అట్టి పశ్చాత్తాపంకలిగిన దాఖలా కనిపించదు. అందువల్ల మనమే ముందు నడవక తప్పదు.

కాని, ఇంతసాహసం చేయవలెనని అడిగేదెవరు? అడిగే ధైర్యంవుంటే, అమలుజరిపే స్థైర్యం రాష్ట్రపతికి రాకమానదు.

ఇందువల్ల ఒకప్రయోజనం సిద్ధిస్తుంది. ఎన్నికల ఫలితాలు పార్టీల అవకాశవాదపు కలయికలకు అనుకూలించకపోయినా. దేశం నష్టపడదు. మళ్ళీ ఎన్నికలు వచ్చేలోపుగా దేశానికి స్థిరత్వం వుంటుంది

• • •

మన దేశంలో నీతివిజాయితీలు వహించి మనం చేతులారా కల్లోలాన్ని సృష్టించుకుంటే, ప్రపంచరంగాన సాయుధశక్తిని రాజ్యాలు బ్రహ్మాండంగా సృష్టించుకుని, బ్రహ్మాండం నిబంగానే బద్దలైపోయే పరిస్థితిని- అవిధంగా ఆత్మవినాశనాన్ని- కొనితెచ్చుకున్నవి. అణ్వస్త్ర శక్తిని అదుపులో వుంచడానికి ప్రయత్నిస్తున్నవి. తమ తమశక్తులను తగ్గించుకునే ఒప్పందాలకు దిగుతున్నవి. ఐనా, ఒకరిపై పరొకరికి అపనమ్మకం పోలేదు ఎట్లయినా అవతలివారిదే ఆధిక్యం అనిపిస్తున్నదే అన్న సంశయాలు ఉభయవర్గాలకు లోలోన కలిగినవి. సోవియట్ శక్తి ఎక్కువ గనక పశ్చిమ యూరప్‌లో కొన్ని మర్యరకం మిసయిల్ సాధనాలు కొత్తగా తయారుకావలెననే అభిప్రాయం. బలపడింది వెంటనే రష్యా నాయకుడు బ్రెజ్నేవ్ తూర్పు జర్మన్ (ఎర్రటి సీమ) నుంచి 20 వేల మందిగా సైనిక బలగన్నీ, వెయ్యి టాంకులను తన దేశం ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించారు. ఆ ఉపసంహరణ జరిగినా, సోవియట్ సాయుధశక్తి ఎర్రటి సీమలతో (తూర్పు యూరప్‌లో, పోలెండు, తూర్పు జర్మన్, జెకోస్లొవేకియా సీమలలో మూడు లక్షల వలసై వేలు - నాలుగు లక్షల వరకు సోవియట్ సేన వున్నందువల్ల, పెద్ద మార్పేమీ ఈ ఉపసంహరణవల్ల జరగదని కొందరి వాదన.

అవతలివారు తమ బలగంలో మంచి ఇరవై వేల మందిని మరలించుకుంటే, తాము ఒక లక్ష మంది సైనికులను తరలించుకుంటామని రష్యన్లు అన్నారు. ఇప్పటి సూచన ఏమైనదని పశ్చిమ యూరప్ నాయకులడుగుతున్నారు.

అది అట్లా వుండగా: ఇప్పుడు బ్రెజ్నేవ్ చేసిన సూచనకు అనుగుణంగా కొంత సైనాన్నీ-సాయుధశక్తిని పశ్చిమయూరప్‌కు తరలించకపోవలెనని రష్యా కోరింది. ఈ కోర్కె నెరవేరితే, రష్యా సైనిక ఆధిక్యం రక్షింపబడుతుందనీ, ఇది ఆక్షేపణీయమని కొందరంటున్నారు. ఎవరేమన్నప్పటికీ, కయ్యానికి దిగడానికి బ్రెజ్నేవ్ సమ్మతించరు. నెమ్మదిగా, పాశ్చాత్యులకు టోపీ వేయగలరు. తగు జాగ్రత్తలో అతడి చర్యలు గమనింపదగినవని విషయజ్ఞుల విశ్వాసం. ★

సభలు

(6వ పేజీ కొరవ)

దారు. ఈ సభనుకూడా రాజగోపాలరెడ్డి గారే అధ్యక్షించారు.

నాస్తికత్వం, హేతువాదం, —ఈరెండు అంశాలగురించి అరటిపండు వొలిచి చేతిలో పెట్టినట్లుమాట్లాడారు లవణంగారు. నాస్తికత్వం అంటే కేవలం దేవుడు లేడనేవాదం కాదని, అదొక సంపూర్ణ జీవిత విధానమని, మానవుడిలోని భయంనుండి పుట్టినభావమే దేవుడని. దేవుడినుండి మతం, చందంచి కులాలు, మూఢనమ్మకాలు పుట్టి మానవుని సంప్రదాయ పంకిళ్ళలో తనంతటానే బానిసై పోయాడని లవణం గారన్నారు. వీటన్నిటివల్ల సాంఘికవ్యవస్థ ఛిన్నాభిన్నమైపోయింది. ఇప్పటినమాజానికి మతం ఒక రాచపుండు దానికి దివ్యౌషధం నాస్తికత్వం అన్నారు లవణం.

"స్త్రీ మారితే కుటుంబం మారుతుంది. కుటుంబం మారితే సంఘం మారుతుంది అందువల్ల స్త్రీలు నాస్తికత్వం, హేతువాదం అలవర్చుకోవాలి' అన్నారు శ్రీమతి హేమలతాలవణం.

ఈ రెండు సభలకు స్వాగతం, వందనాలు నెల్లూరు హేతువాదసంఘ కార్యదర్శి శ్రీ పి. భీమన్న చెప్పారు.

క్రాఫ్టు టీచర్ల విద్యామహాసభ

రాష్ట్ర ఆర్ట్సు అండ్ క్రాఫ్టు టీచర్ల విద్యామహాసభ- 4 తేదిన జి.వ హాలులో జరిగింది. అన్నిజిల్లాలనుంచి ప్రతినిధులు వచ్చారు: సభను విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్రామరెడ్డి ప్రారంభించాల్సింది. కాని, కారు చెడిపోయిందని చెప్పి ఆయన రాలేదు. విద్యాశాఖ రిప్యూటీ డైరెక్టరు శ్రీ పి రామచంద్రనిశ్లే ప్రారంభం, అధ్యక్షత - రెండువనులూచేశారు. స్కూళ్లలో వృత్తి విద్యకు ప్రాధాన్యం వస్తున్నదని, అందుకు తమ సూచనలు చెప్పాలని నిశ్లేగారు కోరారు.

ఎమ్మెల్సీ శ్రీ ఎం. బాలకృష్ణమ్మ ఆర్ట్సు టీచర్లకు సరైన పరికరాలు లేవని వారి సమస్యలు అపరిష్కృతాలుగానే వుండిపోతున్నాయని అన్నారు. ఎమ్మెల్యేలు కె వి. సుబ్బారెడ్డి, డాక్టర్ బి. సుందరరామరెడ్డి, ఎమ్మెల్సీలు ఎం. జె మాణిక్యరావు, పి భుజంగరావు, బి ఎం. హెచ్. ఎన్. జనార్దనరావు, జి. వ. కార్యదర్శి శ్రీ వ్యాసకుమార్, సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. రామకృష్ణయ్య తదితరులందరూ మాట్లాడారు. శ్రీమతి రాధాబాయి సుప్రభాతం, శ్రీమతి ఎ. ఎస్. పర్వతవర్ధని మంగళగీతం పాడారు. ప్రధాన కార్యదర్శి శ్రీ టి పి. మస్తానయ్య నివేదిక చదివారు. శ్రీ టి. లోకనాథం సంఘ కార్యక్రమాలు వివరించారు. శ్రీ ఎన్. నరసింహంగారు స్వాగతం, శ్రీ వి. రామకోటయ్య వందనాలు చెప్పారు. ★

ఉదయగిరి

(6 వ పేజీ కొరవ)

గడుపుతున్నారు. వాళ్ళకు ఆస్తులులేవు: బ్రతుకుకొక భద్రతలేదు, భవిష్యత్తు లేదు 'శనిదేవత రథచక్రపుటిరుసులలో' చిక్కుకున్న దీనులుగా, హీనులుగా, 'బ్రతుకు కాలి, పనికి మాలి'న అడవి మనుషులుగా జీవితాలు వెళ్ళబోస్తున్నారు.

హరిజనగిరిజనాది బడుగు వర్గాలకు పొలాలిచ్చి రూకలిచ్చి, రుణాలిచ్చి, బ్రతుకు తెరువు చూపుతున్న ఈనాటి ప్రభుత్వం కూడా ఈ 'నేరస్తజాతి'ని ఎందుకు వెలివేస్తూందో, ఎందుకు చిన్నచూపు చూస్తూందో అర్థంకాదు వారు వంశపారంపర్యంగా సాగుచేసుకుంటున్న పొలాల మీద వారికి హక్కులిచ్చి, తగిన సదుపాయాలు సౌకర్యాలు కల్పించి, 'ఈ స్వతంత్ర భారతదేశంలో మేమూమనుషులమే' నని వారు తలెత్తుకొని తిరగగల్గేట్లు, స్వేచ్ఛా, భవిష్యత్తు మీద నమ్మకంతో బ్రతకగల్గేట్లు చేయడం ప్రభుత్వ విధి. ★

విశ్వోదయ-కావలి

విశ్వోదయను స్థాపించి 28 సంవత్సరాలైంది. ఈ నెల 14 వ తేదీన 'విశ్వోదయ 28 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జవహర్ భారతి ఆవరణలో జరుపుతున్నాము. ఆరోజు ఉదయం 9 గంటలనుంచి వివిధ కార్యక్రమాలుంటాయి. ఆ పండుగరోజున మాతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొనమని మా పూర్వవిద్యార్థులను కోరుతున్నాము.

డి రామచంద్రారెడ్డి
రెక్టార్

నెల్లూరు 1వ అ॥ జి॥ ము॥ కోర్టులో
ఇ. పి 136/1978 ఓ పి 142/1964
నెల్లూరు మునిసిపల్ కౌన్సిలు
—పిటిషనరు (డి. హెచ్.)
1. గ్రంధి శ్రీరాములుశెట్టి వగయిరాలు
—రెస్పాండెంట్లు (జె. డి. ఎన్)

ఈ నెంబరు డిక్రీ బాకీకి ధార్మికం రెస్పాండెంట్ల రాబూకు నెల్లూరు నెం 6 దు వార్డు స్టోనుహవుస్ పేట ప్రకాశ్‌నగరులోని డోరు నెం 17 రు గల యిల్లు, స్థలమును పై కోర్టువద్ద తే 3-12-1979 దిన వేలము వేయబడును:

డిక్రీదారు విలువ రు. 1,000/-
అమీనా విలువ రు. 30,000/-
—టి. సుదరరామిరెడ్డి,
పిటిషనరు అడ్వొకేటు.

నెల్లూరు జి॥ ము॥ కోర్టులో
O P No 42/79

వొమ్మెన సుబ్రహ్మణ్యం —పిటిషనరు

ఇందువల్ల యావన్మందికి తెలియ జేయడమేమనగా, రేబులంగా రవణమ్మ లక్ష్మమ్మ వ్రాసిన రిజిష్టరు వీలునామా ప్రకారము పిటిషనరుకు హక్కుగల ¼ భాగము రాబట్టుకొనుటకు వారసు సర్టిఫికేటు యిప్పించమని కోరియున్నారు, ఎవరికైనా ఆక్షేపణలు వున్నయెడల 3-12-79 తేదిన పగలు 10.00 గంటలకు హాజరై తెలుపుకొనవలెను

—ఎస్. పి. ఆర్. విఠల్‌రావు
పిటిషనరు యొక్క అడ్వకేటు

జమీన్‌రైతు చందా

సంవత్సర చందా	రు 25.00
6 మాసములకు	రు 13.00
విడిప్రతి	రు 00.50

శ్రీ రామాలయ దేవస్థానము
బుజబుజనెల్లూరు
లక్షార్చనాహ్వానము

కార్యక్రమము ; తే 11-11-79 ది ఆదివారం ఉ. 7 గంటలకు

జగదేవిపేట వాస్తవ్యులు శ్రీ జగ్గా రంగారెడ్డిగారి ద్రవ్య సహాయముతో నిర్మించిన
"భోజన శాలను"
శ్రీ యడ్లపల్లి గోవిందుశెట్టిగారు
ప్రారంభోత్సవము చేయుదురు.
గీతాపారాయణము, లక్షార్చన, శ్రీ సీతారాముల కళ్యాణము జరుగును.
కళ్యాణ ఉభయకర్త ; శ్రీ పాదర్తి ముత్యాలుశెట్టిగారు, నెల్లూరు
మధ్యాహ్నము 12 గంటలకు సంతర్పణ జరుగును.

సంతర్పణకు బియ్యము ఇచ్చిన దాతలు :
శ్రీ మెంటా వరసింహస్వామిశెట్టి, శ్రీమంతు వెంకటేశ్వర్లు యాదవ్, శ్రీ బి. వి. రావు యాదవ్, శ్రీ వచ్చుబట్ల ఆదిశేషయ్య యాదవ్

శ్రీ రామాలయ ధర్మకర్తల మండలి.



మా అమ్మగారైన
పాలిచర్ల అక్కమ్మ
3వ తేదీ రాత్రి 3.30 గంటలకు స్వర్గస్తురాలైనారు.
ఉత్తరక్రియలు
13, 14 తేదీలలో కావలిలో మా స్వగృహమున జరుగును.

13-11-79 మంగళవారం నిలుపు
14-11-79 బుధవారం ఎత్తురేవు

కుమారులు : పాలిచర్ల రామకృష్ణారెడ్డి
,, శంకరరెడ్డి
,, రఘురామరెడ్డి

సహకార వ్యవసాయ క్షేత్రాలు (4వ పేజీ కొరవ)

విధంగాకూడా ఈక్షేత్రాలకు ప్రాణవాయువు నిచ్చింది, సమాజంలోని అసమానతలను కొంతవరకైనా తొలగించడానికి ఇదొక మార్గంగా ఆయన భావించారు. ఇది సరైన, శాస్త్రీయమైన మార్గమా- అన్నది అటుంచండి- మొత్తం సమాజంలోని ఆర్థిక అసమానతలను తొలగించకుండా, ఏదో కొద్ది మందికి మాత్రం జీవనోపాధి కల్పించే పథకాలవల్ల సంఘం మౌలికస్వరూపం మారదన్నమాట వాస్తవమేఅయినా, ఆయన దృష్టి బడుగువర్గాలకు ఏదోవిధంగా సహాయంచేసి, వారిశ్రేయస్సుకు దోహదం చేయడం మాత్రమే- పేదలకిచ్చే బంజరు పొలాలను వారు గంజినీళ్ళకు అమ్ముకొని కడకు గోచిపాతలతో మిగిలి, యథాస్థితిలో బ్రతుకులీడుస్తున్నారు గనుక, గత అనుభవాన్ని దృష్టిలోపెట్టుకొని ఈ సంఘాలను ఆయన కొత్తపద్ధతిలో రూపొందించారు

ఈ వ్యవసాయ సంఘాలలో సంఘానికే తప్ప. సభ్యులకు ప్రాధాన్యంలేదు సభ్యులకు భూమిమీద యాజమాన్యంగానీ, యాజమాన్యపు హక్కుకానీ ఉండదు: ఆహక్కు ప్రభుత్వమే వుంచుకున్నది. భూమిని ఆర్. డి. ఓ. పేరిట రిజిస్టర్ చేయించారు. సహకార వ్యవసాయ సంఘ సభ్యులకు వారి ఫోటోలు జతచేసిన లీజు పట్టాలుమాత్రం ఇచ్చారు. ఆపట్టాలను విక్రయించుకొనే హక్కుగాని, వారసత్వపు హక్కుగానీ వారికి లేవు. పోతే, ఈ వ్యవసాయక్షేత్రాలకు ఋణ సౌకర్యం కల్పించడానికి అనేక సంస్థలు ముందుకొచ్చాయి. అవి_ షెడ్యూల్డ్ కులాల, వెనుకబడిన వర్గాల ఆర్థికమండలి, వ్యవసాయాభివృద్ధి బ్యాంకు, ఆరు సూత్రాల పథకం, సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ

ఆ విధంగా 1974 నుండి ఈనాటి వరకు జిల్లాలో మొత్తం 842 సహకార వ్యవసాయక్షేత్రాలను స్థాపించారు; వాటికి మొత్తం లక్ష 32 వేల 832 ఎకరాలా 45 సెంట్ల భూమిని దఖలు పర్చారు ఈ సహకార సంఘాల్లో మొత్తం 76,829 మంది సభ్యులున్నారు. వారిలో షెడ్యూల్డు కులాలవారు 39 334 మంది; షెడ్యూల్డు జాతులవారు 14,194 మంది; 19557 మంది వెనుకబడిన తరగతులవారు; ఆర్థికంగా వెనుకబడిన ఇతర తరగతులవారు 3544 మంది.

సర్కారువారు ఇచ్చిన లెక్కలననుసరించి ఈ 842 సహకార వ్యవసాయ క్షేత్రాలకు చెందిన 1,32,632 ఎకరాల్లో ఇప్పటిదాకా 98,140 ఎకరాలను మరమ్మత్తుచేసి, సాగుకు లాయకీ చేశారు. ఈ సహకారక్షేత్రాలకు ఎన్. సి. డి. సి. కార్పొరేషన్ద్వారా అయితేనేమి, వ్యవసాయాభివృద్ధి బ్యాంకులద్వారా అయితేనేమి, సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ నుంచి అయితేనేమి ఇప్పటికి మొత్తం 6 కోట్ల 33 లక్షలా 25 వేలా 938 రూపాయలు ఖర్చయినట్టు సర్కారువారి లెక్కలు చెప్తున్నాయి

మరి కాస్త వివరాలలోకి పోతే, ఈ ఆరుకోట్లా 33 లక్షల్లో పొలాం మరమ్మత్తు బావుల త్రవ్వకం, ఫిల్టర్ పాయింట్లు ఆయిలింజన్లు వగైరాల భూమికి అనుబంధించిన పథకాలగాను 3 కోట్లా 80 లక్షలా 33 వేలా 841 రూపాయలు; గొర్రెలు బర్రెలు వగైరా స్వయం ఉపాధి కల్పనా పథకాలగ్గాను కోటి 29 లక్షలా 147 రూపాయలు వెచ్చించారు.

ఐతే ఇన్ని కోట్లు ఖర్చుచేసి సాధించిందేమిటయ్యా అంటే _ఆ లెక్కలూ వినండి. ఈ 842 సహకార క్షేత్రాల్లో బావులైతేనేమి, ఫిల్టర్ పాయింట్లయితేనేమి మొత్తం 3102 వేయించారు; ఆయిలింజన్లయితేనేమి, ఎలక్ట్రిక్ మోటార్లయితేనేమి మొత్తం 3,117 బిగించారు. సహకార వ్యవసాయ సంఘ సభ్యులకు 2881 యూనిట్లగొర్రెలు, 4263 దుక్కిటెద్దులు, 4418 పాడి పశువులు కొనిచ్చారు. అంతేకాదు; ఈ సహకార క్షేత్రాలకు సంబంధించిన హరిజన గిరిజనవాడల్లో ఇప్పటికి 146 స్కూలు భవనాలు, 130 పొగాకు బారెన్లుకూడాకట్టారు.

_ఇవన్నీ సర్కారువారు చూపుతున్న అంకెలు; కాగితాలమీద దర్శనమిస్తున్న సాక్ష్యాలు. మరి ఇందులో సద్వినియోగమైంది ఎంత, సత్ఫలితాల నిచ్చిందెంత; స్వాహా అయిందెంత, దుబారా జరిగిందెంత అన్నది వేరే విషయం 6 కోట్ల 33 లక్షలు ఖర్చు చేశామంటున్నారు; అంతా నిజంగానే ఈ క్షేత్రాలకు ఖర్చు చేశారా? అన్నది మరొక ప్రశ్న. ఇవన్నీ లోతుకు దిగి దర్యాప్తు చేయాల్సిన విషయాలు. ఆ దర్యాప్తు పూనుకునేముందు ఒక్కమాట చెప్పి ఈ వారానికి ముగిస్తాను, సహకార వ్యవసాయక్షేత్రాలమీద ఖర్చు చేసిన డబ్బులో ముప్పాతికభాగం వృధా అయిందని మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు. ప్రభుత్వం చూపుతున్నది అంకెలగారడీ. నిజానికి ఈనాడు ఎన్నిక్షేత్రాలు సుక్షేత్రాలుగా ఉన్నాయో ఒక్కసారి జిల్లా అంతా పర్యటించిచూస్తే గుండెలు బాదుకోక తప్పదు. ఏవో కొన్ని క్షేత్రాలు- ముఖ్యంగా కోవూరు, నెల్లూరు తాలూకాల్లోవి- బాగా పనిచేస్తున్నాయన్నమాట వాస్తవమేకానీ, మిగతా ప్రాంతాల్లో ఎక్కడో అరకొరా తప్ప సహకార వ్యవసాయక్షేత్రాలన్నవి నామమాత్రావశిష్టంగా తయారయ్యాయనే చెప్పాలి వివరాలలోకి తిర్గి పోదాంకానీ, మొత్తమ్మీద ప్రభుత్వం చెప్పిన ఆరు కోట్ల రూపాయల్లో ఎక్కువభాగం బూడిద పోసిన పన్నీరయింది. ఇది నిష్టురనిజం,

సహకార వ్యవసాయక్షేత్రాల బాగోగులనుగూర్చి పైవారం వివరంగా ముచ్చటించుకొందాం: అప్పటికిక సెలవు.

— (సశేషం) ★

గ్రంథ సమీక్ష
(4వ పేజీ కొరవ)

భారతం ఒకటికి రెండుసారులు తప్పక చూడవలసి వుంటుంది యుద్ధకాండలో పద్యములు రామబాణములవలెనే దూసుకపోయినవి

''సరయూనదితీరంబున
పురమొప్పు నయోధ్యయనగ
భూకాంతమణి
వాహార తరళమో యన''

అనే కథాప్రారంభపద్యమూ ''తరుణారుణ రేఖాజనుడును, హరిణాంకుని మరగి గగన హరిణేక్షణ'' అనే సంధ్యావర్ణనపరమైన పద్యమూ అల్లసాని పెద్దనాదులను జ్ఞప్తి కెలయిస్తూ ప్రాచీనసాహిత్యం వీరెంత శ్రద్ధంగా పరిశీలించారో విశదం చేస్తాయి.

విశాలమైన రామకథను ఇంతసంగ్రహపక్కని చిట్టిపొట్టికందాలలో కూర్చడం తేలికపనిగాదు. ఎంత పాకసౌకుమార్యమున్నను, కయ్యాచాతుర్యమున్ననూ కేవలం కథాకథనపైఖరి రుచి గొల్పదు. అందుకే అవకాశమున్నంతలో అక్కడక్కడ వర్ణనలు చొప్పిస్తారు. పాత్రల చేత సందర్భోచిత వర్ణనలు చేయిస్తారు.

''వీచెను చల్లని గాలులు
మోమచు సుమపరిమళ
ముల మోదంబలరగా;
పూచెను కలువలు కొలకుల:
తోచెను శశధరుని రుచులు
తూరుపుగొండగా,''

అని చంద్రోదయ వర్ణనము.

''ఎవ్వరిదానవు? వనమున
కివ్విధి రానేల? యొంటి నేల చరింపగా?
ఎవ్వధిపతి? పే రెయ్యది?
యవ్వని!'' యన రావణునకు
జనకజ పలికెా.
''జనకుని కూరిమికూతుర
ననఘా! నాపేరుసీత; అర్కాన్వయుడౌ
జనపతి దశరథు కోడల;
జనవంద్యుండైన రామచంద్రుని భార్యన్.''

ఇలా పాత్రలనడుమ సంభాషణలు నడుపుతారు. లక్ష్మణుడు రావణు శక్తిచే రణమున గూలినపుడు రామవిలాపము గుండెలను కదిలించి వేస్తుంది రచనలో ఎక్కడా పదికట్టు రాక్షుండవు ధార విరర్గళం; దుష్కరప్రాసలు గూర్చియు అతి సుకరంగా పద్యము లల్లగలరు.

ఇక నిర్వచనోత్తర రామాయణకృతిని అనపల్లివారొక్కరే రచించారు. ఉత్తరరామాయణమును పఠించినను, వినినను సీతారామానుగ్రహము తప్పక లభిస్తుంది; రామప్రసాదముచే జీవన్ముక్తి పొందవచ్చు _అన్న ప్రశస్తి ఈ గ్రంథ విశిష్టతను చాటుతుంది తెలుగులో తిక్కన, కంకంటి పాపరాజు గార్ల ఉత్తరరామాయణములు విస్తృత కథా భాగములతో కూడినట్టివి. అవి నందితజనైక వేద్యములు సాధారణ పఠితకు అందుబాటులో నుండవు. ఈయన ఉత్తరరామాయణం అట్లుకాక 411 పద్యాల సంగ్రహకృతి. కవిత్వం మృదుమధుర శబ్ద పేశలమై ప్రసాదమాధుర్యాది గుణశోభితమై హృద్యంగా వుంటుంది. ఈ కావ్యలో రావణ కుంభకర్ణ జననము, వేదవతీ వృత్తాంతము, కార్తవీర్యుని పరాక్రమము, హనుమంతుని జన్మోదంతము, రంభారావణసమాగమము, వాలిసుగ్రీవుల పుట్టుక, కపిల సగరకుమారుల సమాచారము సీతాపరిత్యాగము, కుశలవుల జననము, మున్నగు కథాకథనములు మనోజ్ఞముగ వర్ణింపబడినవి ఉత్తరకవితాంతమైన సారళ్యమునకు ఇందలి ప్రతిపద్యము ఉదాహరణమే.

''కమనెరుప జగము లేర్పరు
కమమూలు జగంబులెల్ల కాంచు
లయంబున్
వివిధంప శక్య మగునే?
అనాదినిధనుడగు విష్ణు పద్యుశమహిమల్.
శుకశారికా మయూరీ పికభృంగ
కలస్వనంబు,
నికట సరస్తట హంసీ నికురుంబ
విలాసగతులు,
కలకంఠ మయూర వివహ కలనాదములు,
తరుణస్ఫుట పారిజాత తరువల్లికల_
ఇత్యాది సంస్కృతసమాసములయందును సర్వత్ర సౌలభ్యమే గోచరించును. గ్రంథకుని సీతారాముల పునస్సమాగముతో పరిసమాప్తి గావించుట 'మధురేణ సమాపయేత్' అన్న నియమము పాటించినట్లగును

''ఏకత్రముక్తికి మార్గం రాకథ''_ రామాయణకథ సమగ్రముగ రచించిన అనపల్లి సుబ్బరామిరెడ్డిగారు ధన్యులు. వీరి కవిత మటిలో పుట్టి పుట్టుకోమాడు నట్టిదిగాదు। పదికాలముల పాటు నిలచు నట్టిది అనుట స్తవముగాదు; వాస్తవము.

-ముదివర్తి కొండమాచార్యులు ★

సినిమా
(8 వపేజీ కొరవ)

మట్టావదిపిస్తే ఆకిట్రాక్ ప్రభావవంతుం దని ''కలియుగ మహాభారతం'' రుజువు చేసింది. గుండా సత్యనారాయణ సమర్పణలో రూపొందిన సోమేశ్, వి యస్, ప్రకాశరావు, బోయిన సుబ్బారావు దర్శకత్వంలో నిర్మించిన 'బడాయిబసవయ్య' చిత్రంలో నూతనప్రసాద్ టైటిల్ రోల్ పోషించాడు చిత్రం ఆద్యంతం ఒక వెరైటీపాత్రలో నూతనప్రసాద్ ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకుంటాడనడం నిస్సందేహం ఆర్థికంగా విజయంసాధించే చిత్రాల జాబితాలో ''బసవయ్య''ను నిరభ్యంతరంగా చేర్చుకోవచ్చు. ★

గుప్పెడు మనసు
(8వ పేజీ కొరవ)

ఎవరికివారే యమునాతీరే అన్న రీతిలో కుటుంబం ముక్కచెక్కలై పోతుంది

అందర్నీ కలిపే బాధ్యత కథకు దేవి మీద పడుతుంది. అప్పచేసి, ఆనాటి దుర దృష్టదినాన తనలో పెరిగిన పాపఫలి తాన్ని మాళి అప్పచెప్పి, తాను ఆత్మ హత్య చేసుకొంటుంది. అక్కడితో అన్ని సమస్యలకు, సినిమాకు శుభం.

మనస్సు గుప్పెడే అయినా, అది పెద దారి త్రొక్కితే వచ్చే సమస్యలు కోకొల్లలు గుప్పెడు మనస్సును గమ్యం గుండచేయడానికి, గుండెదేశ నమ్మి కట్టించడమొక్కటే మార్గం. అంటుంది చిత్రం.

టైటిల్స్ లోనే ప్రత్యేక ఆకర్షణ పెట్టారు దర్శకుడు బాలచందర్ లేత్రేళ్ళ కదలికతో రకరకాల బొమ్మలు వీటిని సృష్టించడం తమాషాగావుంది. ఆ ఆకర్షణలో పడిపోయి టైటిల్స్ చూడడం కుదరలేదు. అందువల్ల సగంమంది సాంకేతిక నిపుణుల పేర్లే తెలియలేదు.

చిత్రానికంతా వెన్నుకోదగింది మాటలు. మొదటి సగభాగం నవ్వుమాటలు, రెండవ భాగంలో పాత్రలచర్యలు భావ్యంగా కల్పించారు రచయిత. (పేరు తెలియదు).

దర్శకత్వం బాలచందర్ పక్కీ లో _సాగిపోయింది. మరో చరిత్రాది చిత్రాల మాదిరే గమనం, గమ్యం. చిత్రంలో పాత్రలు అంతా కలిసితే ఏమిటిది పద్మిత్రంలోనూ అనే మకాలు. అయినా ఆ విసుగు కల్పించకుండా, సాఫీగా నడిపారు బాలచందర్. సింపిల్ గావుంది దర్శకత్వం. కథ పాదా।


నటనలో సుజాత (విద్య) కే పస్తు మార్కు. నిండుకుండ వంటి నటన, కన్నులకింపైన రూపం. పిల్లకోతి బేబీగా సరిత చలాకీ నటనే చేసింది కాని, మొదట మొదట స్కూలుపిల్ల మాదిరి చూడడం ఎబ్బెట్టుగా వుంది. అమూల్ బేబి అట్టాన్నే పదహారేళ్ళకు పెరిగితే ఎలావుంటుందో, అలావుంది సరిత. అంత బొద్దురూపంలో 'బేబీ' రూపొందుకోవడం దురాశేకదా! ఆ దశ దాటిన తర్వాత నటనకి రూపానికి చక్కగా జత కుదిరింది శరత్ బాబు (విద్య భర్త), నారాయణరావు (మోహ), రమణమూర్తి (విద్య తండ్రి) వగైరాలు కూడా బాగానే నటించారు.

ఒక్కటే ఒక్క డ్యూయెట్ పెట్టారు. అది కలలో గీతమే అయినా, లేకుండా వుంటే ఇంకా బాగుండేది. తిక్కినపాటలు వినగినవాటిక్రిందే లెక్క.

ఎక్కడా అతి లేకుండా, ఎబ్బెట్టులేకుండా దూపకుండా సంసారపక్షంగా, సంస్కారవంతంగా తీసిన చిత్రం గుప్పెడు మనసు. కాలక్షేపానికి ఇది మంచి బాణీ. ★

Just Arrived
చలికాలానికి
ఉలన్ స్వెట్టర్లు, మఫ్లర్లు
బేబీసూట్లు, టోపీలు
వచ్చివున్నవి.
భరణి టెక్స్ టైల్స్
(విజయా బ్యాంక్ మేడమీద)
ట్రంక్ రోడ్ - నెల్లూరు-1
ఫోన్ : 444

యూనివర్సల్ కాలేజి
రాయాజీవీధి - నెల్లూరు
ఎట్టి విద్యార్హత లేకున్నను B. A., B. Com., చదువవచ్చును.
20 సంవత్సరములు పై బడిన వారెవరైనను ఆంధ్ర యూనివర్సిటీ వారు జరుపు ఎంట్రెన్స్ పరీక్షలలో ఉత్తీర్ణులు కావచ్చును.
క్లాసులు 12-11-79 నుండి ప్రారంభమగును.
—వివరములకు వెంటనే సంప్రదించండి—
—ప్రిన్సిపాల్

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్ ను వాడిన స్త్రీలు ఎందరో
ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపనుపూర్తిచేసి మీ బాధలతో పంపండి.
పేరు ______
విలాసము: ______
______ PIN ______

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్

జిల్లావార్తలు (నవ పేజి కొరవ)

పరిస్థితి విషమించేట్లుందని 31 తేదీ వాటికే తెలిసినా, పోలీసు ఎందువల్లనో ప్రమత్తతతో ఉంటింది. అందువల్లనే రౌడీలకు అలుసు అయిపోయింది; వారి దౌర్జన్యకాండకు అంతూ పొంతూ లేకుండా పోయింది.

అల్లూరులో ఇప్పటి సమస్య గ్రామ కక్షలు కాదు అవి వర్గాలు కావడం ఏమంత కష్టసాధ్యం కాదనుకోవచ్చు కానీ అల్లూరు ఇప్పుడు రౌడీల రాజ్యమై పోయింది. గ్రామకక్షలనే ముసుగులో రౌడీలు స్వైరవిహారం చేస్తున్నారు; భయానక పరిస్థితి కల్పిస్తున్నారు. ఇది శాంతి భద్రతలకు సంబంధించిన సమస్య దీన్ని పోలీసువారే అదుపులోకి తీసుకరావాలి. ఇంత జరుగుతున్నా ఆ రౌడీలను ఎందుకు స్వేచ్ఛగా వదిలేస్తున్నారో అర్థం కాదు. వాళ్ళను అదుపులోకి తెస్తే, ఈ గ్రామంలోని ఇరువర్గాలకు జ్ఞానోదయం కావడం పెద్దపనేమీకాదు

ఆత్మకూరు విద్యార్థుల ఆకతాయి తనం

ఆత్మకూరు తాలూకా రేవూరు, కొత్తపల్లి వగైరా గ్రామాల విద్యార్థులు తమను బస్సుల్లో ఉచితంగా ఎక్కించుకోవడం లేదని రోడ్డుమీద కరతుమ్మ కంప తెచ్చి పోస్తున్నారట. వర్షాంగుకి నాలగైదు చోట్ల దట్టంగా మండలువేసి పెడుతున్నారట దీనివల్ల సోమశిలకు పోయే వాహనాలకు చెడ్డ ఇబ్బందిగా వుందని ప్రయాణీకులు గోల పెడుతున్నారు.

రాముడుపాళెం పిడుగు చావు

నెల్లూరు తాలూకా రాముడుపాళెంలో 3 తేది సాయంత్రం పిడుగుపడి పెరికంటి వెంకయ్య అనేరైతు అక్కడికక్కడే చనిపోయాడు, పొలంలో పని చేసుకుంటుండగా మృత్యువు రూపంలోవచ్చి పిడుగు వెంకయ్యను పొట్టనబెట్టుకొంది. పాపం, అతనికి భార్య, నలుగురు పిల్లలు వున్నారట.

గూడూరు దోమాయణం

గూడూరులో ఇటీవల దోమలబాధ కృతిమించుతున్నదని, శ్రీ ఎమ్. వి. కృష్ణమూర్తిగారు ... గూడూరు మురికికాల్వలకి ప్రసిద్ధి. ప్రతిరోడ్డు ఒక కాలవై పారుతుంటుంది అక్కడ. ఆ మురుగునీళ్ళపై అప్పుడప్పుడు మందునీళ్ళు చల్లేవారు, ఇంతకుముందు రోజుల్లో. ఇప్పటి మలేరియాశాఖవద్ద, మందులు గిందులు లేవట, అందువల్ల పట్టణంలో మలేరియా వ్యాప్తికి వారు ఉడతాభక్తి సేవచేస్తున్నారు. కృష్ణమూర్తిగారూ, గూడూరులోనేకాదు, మా ఊళ్లోకూడా దోమాయణం జాస్తిగానేవుంది.

వెంకటగిరితాలూకా దాదెరువు పథకం

వెంకటగిరి తాలూకా దాదెరువు పథకం అమలుచేయుటానికి ప్రభుత్వం అనుమతించిందని ఎమ్మెల్యే శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. తొమ్మిదిన్నర లక్షలు ఖర్చుకాగల ఈ పథకం క్రింద, దేవుని కోన వాగుకు ఆనకట్ట కట్టారు. వాగులోని నీటిని దాదెరువుకు మళ్ళిస్తారు. ఈ పథకం ఎనిమిదేళ్ళనుంచి అధికారుల ఫైళ్ళమీద కాగితాల దొంతర్ల క్రింద నిద్రపోతుందట. మైనర్ ఇర్రిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎ. కె. రాజు దాని దుమ్ముదులిపి, మంజూరు చేశారని శ్రీనివాసులురెడ్డిగారు చెప్పారు. ఆయన సాధించిన ఇతర పథకాలకూడా కూడా తెలియజేశారు వినండి.

* * *

వెంకటగిరి తాలూకాలో విద్యుదీకరణకు దాదాపు 20 లక్షలు ఖర్చుగాగల పథకం ఒకటి మంజూరైంది. కేంద్ర ఇంధనశాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ మొన్న శ్రీనివాసులురెడ్డిగారికి ఒకజాబు వ్రాస్తూ ఈ సంగతి చెప్పారు, ఇప్పటికే విద్యుచ్ఛక్తి వున్న 8 గ్రామాలతోసహా మొత్తం 34 గ్రామాలలో ఈ పథకం క్రింద పంపుసెట్లు, వీధి లైట్లు వేస్తారు.

* * *

వెంకటగిరిలో టూరిస్టు బంగళా విషయం అక్టోబరు 6 తేది శాసనసభలో ప్రస్తావన తెచ్చారు. ఈ బంగళా ఇప్పటికే మంజూరు అయిందని, రెండు లక్షల అరవైవేలఖర్చుతో వచ్చే సెప్టెంబరుకి పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు.

* * *

గూడూరు మంచినీటి పథకం గురించి కూడా శ్రీనివాసులురెడ్డిగారు గట్టిగా తగులుకొన్నారు 16 లక్షల 72 వేలు ఖర్చుకాగల ఈ పథకానికి ఇప్పటివరకు రెండున్నర లక్షలు ఖర్చుచేశారని, మేతుపాల వల్ల పని నిల్చిపోయి వుందని, 1980 మార్చి నాటికి పూర్తవుతుందని సమాధానం వచ్చింది.

. . .

ఆర్మగాన్ లైటుహౌసుకు 31 లక్షలు ఖర్చవుతుందని, వచ్చేఏడాది ఆఖరునాటికి పూర్తిచేస్తామన్న హామీకూడా శ్రీనివాసులురెడ్డిగారు పొందారు ప్రభుత్వం నుండి.

గూడూరు తాలూకా కొక్కుపాడు చెరువు మరమ్మత్తుల విషయంకూడా అడిగారు శ్రీనివాసులురెడ్డి దాని మరమ్మత్తులు పోయిన సంవత్సరమే పూర్తయిపోయాయని చెప్పారు.

ఉత్తమ నెల్లూరు బస్సుకు ఉద్వాసనే ఉత్తమం

నెల్లూరు నుంచి ఉత్తమ నెల్లూరుకు ఒక ఆర్. టి. సి. బస్సు వుంది. అది వుండటంకన్న లేకుండటమే శ్రేయస్కరం అని శిద్ధినరం పర్వెంట్ శ్రీ దువ్వూరు వెంకటసుబ్బారెడ్డి వ్రాస్తున్నారు. ఇది యిబ్బూరుపాడు (సీతారామపురం)లో విడుస్తున్నది దుబ్బవక్కల ఏడెనిమిది మైళ్ళనుంచి ప్రయాణీకులు నడిచివస్తే, ఈ బస్సు ఎక్కుతుంటారు. అంతదూరం వానలో, ఎండలోపడి నడిచి వస్తే బస్సువుండదు. ఈసురోమని మళ్ళీ వెనక్కు తిరిగిపోవాలి నెల్లూరు బస్టాండులోకూడా టైంకి కదలదు నెల్లూరులో సాయంత్రం ఐదున్నరకి బయల్దేరాలి. అటువంటిది ఒక్కోరోజు పదింటికిగాని కదలదు సీతారామపురంపోయేటప్పటికి అర్ధరాత్రి దాటిపోతుంది ఇక అప్పుడు, ఆ కారుచీకట్లో ఎట్లా నడిచిపోవాలి ఇంత అధ్వాన్నంగా నడిచే బస్సు వుండేమిసుఖం? లేకేమి నష్టం? అని ప్రశ్నిస్తున్నారాయన వింటున్నారా ఆర్. టి. సి. గారూ.

పెద్ద చెరుకూరు బడి- బుడతల సమ్మె

పెద్ద చెరుకూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు. అంతా పదిపన్నెండేళ్ళ బుడతలు_ తమబడికి మంచి భవనం కావాలంటూ 28 తేది సమ్మె చేశారు ఆ పాఠశాల భవనానికిరొక చిత్రమైన కథ. కొన్నేళ్ళ క్రితం గ్రామస్థులే ఆ భవనం కట్టించడానికి పూనుకొని, ప్లింతు పూర్తిచేశారట తర్వాత ఎందువల్లనో పని నిల్చిపోయింది.

తర్వాత మూడేళ్ళ క్రితం కాబోలు ఇందుకూరుపేట సమితివారు ఈ పాఠశాల భవన నిర్మాణానికిగాను 18 వేలు మంజూరు చేశారట. డబ్బు అయితే మంజూరు అయిందికానీ పని జరగలేదు. ఒకర్ని మార్చి ఒకరికి కాంట్రాక్టు ఇవ్వడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుండిపోయింది ఈలోగా దేవుడు మేలుచేయడంతో తుఫాను రావడం, అసంపూర్ణంగా వున్న భవనం సంపూర్ణంగా కూలిపోవడం జరిగాయి. అంతే, అనాటి నుంచి పిల్లకాయల ఇబ్బంది పాపం, అంతాఇంతాకాదు. ఈ పరిస్థితిని నాలగైదుసార్లు శ్రీ గవర్నమెంటు వారికి ఎరుకపరచుకున్నా, వారికి ఏమనుకున్నట్టయినా లేకపోవడంతో విద్యార్థులు అట్టలపట్టుకొని వీధుల్లో పడక తప్పలేదు దానిదాంత పొరలంటేంతటి దుర్గతి పట్టిందో చూడండి.

అధికారుల దృష్టిని ఆకట్టుకోవాలనే ఉద్దేశంతో సమ్మెచేస్తున్న పిల్లకాయలం బొమ్మకూడా ప్రచురిస్తున్నాము మరి ఇకనైనా వారికి పాఠశాల భవనయోగం కల్గిస్తారోలేదో చూద్దాం.

*



జననం : 15-5-1914
మరణం : 4-11-1979

— నిర్యాణము

నా భార్య

శ్రీమతి గోళ్ళ అడివమ్మ

తే 4-11-79 ది ఆదివారం

ఉదయం 8-20 గంటలకు కార్తీక పూర్ణిమరోజు పరమపదించెను

పెద్దకర్మ

తే 14-11-79 ది బుధవారం ఖమ్మం, వెంగళరావు నగర్‌లో, నా వసతిగృహమున జరుగును.

గోళ్ళ మునెయ్య (భర్త)
చాకలకొండ, ఉదయగిరి తాలూకా, నెల్లూరుజిల్లా.

గోళ్ళ మాలకొండయ్య చౌదరి (కుమారుడు), లక్ష్మీకాంతమ్మ (కోడలు), శ్యామసుందర్ (మనుమడు), శైలజ [మనుమరాలు]

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press. Thipparajuvari Street, Nellore (A P)